


www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 18 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 362 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తెలంగాణలో వడగండ్ల వానలు..

ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ



• 2లో

# మేం కూడా గేట్లు ఎత్తినం!



వంద రోజులు పూర్తిగా పాలనకే.. ఇక నా రాజకీయం చూపిస్తా

కుట్రలను తిప్పికొట్టాలంటే కఠినమైన నిర్ణయాలు తప్పవు

విద్యుత్తు రెగ్యులేటరీ కమిషన్ ఇచ్చిన నోటీసు సరికాదు

కేసీఆర్ నాటిన గంజాయి మొక్కలను ఏరిపారేస్తున్నాం

రాష్ట్ర ప్రజలపై రూ.9 లక్షల కోట్ల అప్పుల కుంపటి పెట్టారు

ప్రవీణ్‌కు టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఇస్తామన్నా అంగీకరించలే

జీఎస్టీ రాబడి పెరుగుతోంది.. సంక్షేమానికి ఖర్చు చేస్తం

గ్రేటర్‌లో 4 సహా 14కు పైగా ఎంపీ సీట్లు గెలుస్తాం

టీయూడబ్ల్యూజే 'మీట్ ది మీడియా'లో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 17 (అక్షరంన్యూస్):**
పార్టీ ఫిరాయింపులకు తాము కూడా గేట్లు ఎత్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఒక సిటింగ్ ఎమ్మెల్యే, సిటింగ్ ఎంపీ గేటు తెరుచుకొని వచ్చేశారని, అవతలి వైపు ఖాళీ అయ్యేదాకా ఇలాగే ఉంటుందని అన్నారు. వంద రోజులు మంచి పరిపాలన అందించామని, ఎవరొచ్చినా చేరికల దాకా పోకుండా పరిపాలనకే పరిమితమయ్యామని చెప్పారు. కానీ, ప్రతిరోజూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు ప్రభుత్వాన్ని పడగొడతామంటూ కుట్రలు చేస్తున్నారని, ఆ కుట్రలను తిప్పి కొట్టాలంటే కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ఆదివారం టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'వంద రోజుల ప్రజాపాలన.. మీట్ ది మీడియా' కార్యక్రమానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. "ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి పారదర్శకంగా పనిచేసే అవకాశం ఇవ్వకుండా.. కేసీఆర్ నుంచి మొదలుకొని కడియం శ్రీహరి, బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రకటనలు చేస్తున్నారు. పార్లమెంటు ఎన్నికలు పూర్తికాగానే ఆపరేషన్ మొదలుపెడతామని బహిరంగంగా అంటున్నారు. ఇది దేనికి సంకేతం? ఈ వంద రోజుల్లో మేం ఎక్కడైనా ఫిరాయింపులను ప్రోత్సహించామా? రాజకీయ ప్రయోజనాలు

➤ మిగతా 2లో..


## నేటి నుంచి

# పది పరీక్షలు

### ఉదయం 9.30కు ప్రారంభం..

### 5 నిమిషాల వరకు విద్యార్థులకు గ్రేస్‌టైం

**హైదరాబాద్, మార్చి 17 (అక్షరంన్యూస్):**
పదో తరగతి వార్షిక పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షల నిర్వహణకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా, ఇంటర్ పరీక్షల సమయంలో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న నిమిషం ఆలస్యమైనా సరే పరీక్ష కేంద్రంలోకి అనుమతించమనే నిబంధనను ఈ పరీక్షల్లో అమలు చేయడం లేదు. పైగా, విద్యార్థులకు ఐదు నిమిషాల గ్రేస్ టైమ్ కల్పించారు. అంటే, షెడ్యూల్ ప్రకారం ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుంది. గ్రేస్ టైమ్ నిబంధన ప్రకారం గం.9:35 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. రాష్ట్రంలో ఈ ఏడాది 5,08,385 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. వీళ్లలో 2,57,952 మంది బాలురు, 2,50,433 మంది బాలికలు ఉన్నారు. పరీక్షల నిర్వహణకు మొత్తం 2,676 కేంద్రాలను సిద్ధం చేశారు. సైన్స్ మినహా అన్ని పరీక్షలు ఉదయం 9.30- 12.30 గంటల వరకు జరగనున్నాయి. సైన్స్ పరీక్ష పేపర్ -1 (ఫిజికల్ సైన్స్), పేపర్-2 (బయోలాజికల్ సైన్స్)గా రెండు రోజుల పాటు ఉంటుంది. ఈ పరీక్ష ఉదయం 9.30-11 గంటల వరకు ఉంటుంది. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు 30వేల మందిని ఇన్విజిలేటర్లుగా నియమించారు. కాగా, పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు ఏదైనా సాయం అవసరమైతే రాష్ట్ర స్థాయి కంట్రోల్ రూం నంబర్‌కు 040-23230942 కు ఫోన్ చేయాలని అధికారులు సూచించారు.



## రేవంత్, భట్టి ప్రయాణిస్తున్న విమానంలో

# సాంకేతిక లోపం

తప్పిన పెను ప్రమాదం ఇదే ఫ్లైట్‌లో పొన్నం, దీపాదాస్ మున్షీ, పలువురు ప్రముఖులు, ప్రయాణికులు

ముంబైకి వెళుతుండగా టేకాఫ్‌కు ముందు లోపాన్ని గుర్తించిన ఇంజనీర్లు

ఆందోళనకు గురైన ప్రముఖులు, ప్రయాణికులు




• 2లో

# కుప్పకూలిన రాష్ట్రాన్ని.. కలిసి నిలబెడతాం

-కక్ష, విధ్వంసం, అవినీతి, దోపిడీలకు జగన్ పర్యాయ పదం

-ఆయనకు ఓటేయొద్దని సొంత చెల్లెళ్లే పిలుపిస్తున్నారు

-మూడు ముక్కలాటతో అమరావతిని సర్వనాశనం చేశాడు

-ల్యాండ్, శాండ్, వైన్, మైన్ సహా దేనినీ వదిలిపెట్టకుండా దోపిడీ

-యువత, రైతులు, పేదలు, మహిళలు తీవ్రంగా నష్టపోయారు

-అప్పుల కోసం కలెక్టర్ ఆఫీసులు సహా అన్నీ తాకట్టు

-ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు

➤ మిగతా 2లో..

**అమరావతి, మార్చి 17 (అక్షరం న్యూస్):**
'ఐదేళ్ల విధ్వంస పాలన.. దురహంకార ప్రవర్తనతో ఆంధ్ర ప్రదేశ్ సర్వనాశనమైపోయింది. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికే మేమందరం కలిశాం. కుప్పకూలిన రాష్ట్రాన్ని కలిసి నిలబెడతాం' అని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ప్రధాని మోదీ పాలనలో





# కాంగ్రెస్‌లో చేరిన ఎంపీ పసునూరి



**హైదరాబాద్, మార్చి 17 (అక్షరంన్యూస్):**
బీఆర్ఎస్ వరంగల్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ బీఆర్ఎస్‌కి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి కొండా సురేఖ దయాకర్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాగా.. పసునూరి దయాకర్ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పనిచేశారు. బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో కొనసాగుతున్న దయాకర్.. 2015 వరంగల్ లోక్‌సభ ఉప ఎన్నిక, 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. మరోసారి ఎంపీ సీటు తనకు ఇవ్వకపోవడంతో కాంగ్రెస్‌లో చేరారు. సిటింగ్ ఎంపీనైన తనకు టికెట్ ఇవ్వకపోవడం బాధ కలిగించిందని అందుకే తాను పార్టీ మారుతున్నట్లు చెప్పారు పసునూరి దయాకర్ తెలిపారు

# రాజ్యాంగాన్ని మార్చే దమ్ము బీజేపీకి లేదు

ఆ పార్టీదంతా హడావుడే.. ప్రజలు మావైపే

ఈవీఎంలు, ఈడీ, సీబీఐ, ఐటీ లేకుండా..

ప్రధాని మోదీ ఎన్నికలకు వెళ్లలేరు

56 అంగుళాల ఛాతీ కాదు.. మోదీ డొల్ల మనిషి

2 పార్టీల పోరాటం కాదు.. సిద్ధాంతాల సమరం

బీజేపీది కేంద్రీకృత పాలన.. మాది వికేంద్రీకరణ

వీవీప్యాట్ స్లిప్పులను లెక్కించాలని కోరాం

కానీ, మా విజ్ఞప్తులను ఈసీఐ పట్టించుకోలేదు

ఐఐటీయన్ కంటే రైతు తెలివి తక్కువ వాడేం కాదు

భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్



• 2లో

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బైక్

## ముగ్గురు మృతి



**జగిత్యాల, మార్చి 17 (అక్షరంన్యూస్):**
జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదంలో చోటుచేసుకుంది. ఆగి ఉన్న లారీ బైక్ ఢీకొనడంతో ముగ్గురు మృతి చెందారు. ఈఘటనవెంకటాపూర్ వద్ద చోటుచేసుకుంది.జగిత్యాల నుంచి కోరుట్ల వైపు ముగ్గురు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వెంకటాపూర్ గ్రామం వద్ద ఆగి ఉన్న లారీని వెనక నుంచి ఢీకొట్టారు. దీంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్ర గాయాలైన మరొక వ్యక్తిని ఆసుపత్రికి తరలించే లోగా మృతి చెందినట్లు వారు పేర్కొన్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బీజేపీలో చేరిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే

# ఆరూరి రమేష్

### వరంగల్ నుంచి పోటీకి ఛాన్స్



**హైదరాబాద్, మార్చి 17 (అక్షరంన్యూస్):**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని భారత రాష్ట్ర సమితి కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఒక్కొరుగా నేతలు పార్టీని వీడుతున్నారు. కొందరు కాంగ్రెస్ పార్టీలో చేరితే.. మరికొందరు బీజేపీలో చేరుతున్నారు. తాజాగా, మరో బీజేపీ మాజీ ఎమ్మెల్యే బీజేపీలో చేరారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ఆదివారం బీజేపీ గూటికి చేరారు. ఆరూరి రమేశ్‌కు కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా

➤ మిగతా 2లో..

# మేం కూడా గేట్లు ఎత్తినం!

ఆశించామా? వాళ్లిద్దరూ (బీఆర్ఎస్, బీజేపీ) ఒకే లైన్‌లో మాట్లాడుతున్నారు. ప్రభుత్వాన్ని పడగొడతామంటే చూసుకుంటూ కూర్చుంటామా? నేను ఇదివరకే చెప్పిన. తారీఖు మీరే చెప్పండి.. చూసుకుందామని. అందుకే ఈరోజు మొదలుపెట్టిన. నిన్న కోడ్ రానంతవరకు ముఖ్యమంత్రిగా విధులు నిర్వర్తించిన. ఇప్పుడు ఎన్నికల నగారా మోగినందున.. ఎన్నికల రూపం చూపిస్తా. ఈ రోజు నుంచి పీసీసీ అధ్యక్షుడిగా పని మొదలుపెట్టిన. ఒక గంటలో మీ దృష్టికి వస్తది" అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తామని సీఎం చెప్పారు. ఔటర్ రింగురోడ్డు లోపలి వైపు ఉన్న సిటీ మొత్తాన్ని గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోకి తీసుకొస్తామని, ఔటర్ నుంచి రీజినల్ రింగురోడ్డు మధ్యలో ఉన్న ప్రాంతాన్ని హెచ్ఎండీఏ పరిధిలోకి తీసుకొస్తామని తెలిపారు. రీజినల్ రింగు రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న ప్రాంతాన్ని రూరల్ తెలంగాణగా పరిగణించి అభివృద్ధి చేస్తామని వివరించారు. వైబ్రెంట్ తెలంగాణ-2050 సాధనే లక్ష్యంగా ప్రణాళికలు తయారు చేస్తామని ప్రకటించారు.

నిజాం నవాబు, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే..

"భారతదేశ చరిత్రలో 1948 సెప్టెంబరు 17వ తేదీకి ఎలాంటి ప్రత్యేకత ఉందో.. తెలంగాణ రాష్ట్రంలో 2023 డిసెంబరు 3వ తేదీకి కూడా అంతే ప్రత్యేకత ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు. "ఏడు తరాలపాటు తన రాచరికాన్ని, ఆధిపత్యాన్ని ప్రజలమీద రుద్ది, స్వేచ్ఛాయుత వాతావరణం లేకుండా పెత్తనం చేసిన నిజాం ప్రభుత్వం సాయుధ రైతాంగ పోరాటానికి తలొగ్గి సెప్టెంబరు 17న ఎలా కూలిపోయిందో.. కేసీఆర్ ప్రభుత్వం కూడా డిసెంబరు మూడో తేదీన అలాగే కూలిపోయింది. నిజాంసాగర్ ప్రాజెక్టు, నిజాం కాలేజీ, నిజాం హాస్పిటల్, ఉస్మానియా యూనివర్సిటీ, ఉస్మానియా హాస్పిటల్ తానే కట్టానని, తెలంగాణ ప్రజలకు కావాల్సినవన్నీ ఇచ్చానని, సంక్షేమం- అభివృద్ధి తానే చేశానని, వారసత్వంగా ప్రజలు బానిసలుగా ఉండాలని, వెట్టిచాకిరి చేయాలని, ఎనిమిదో తరం కూడా తన వారసులే ఏలుతారని ఏడో నిజాం ప్రభువు కోరుకున్నడు. కానీ, ఈ ప్రాంత ప్రజలు అంగీకరించలేదు. కట్టుబానిసత్వం, వెట్టిచాకిరి, హరించిన స్వేచ్ఛ ముందు ఏమిచ్చినా తక్కువేనని భావించి.. కమ్యూనిస్టులు, ఎర్రజెండా నీడలో వేలాది మంది రైతులు ప్రాణత్యాగాల్నచేసి, పోరాటాలు చేసి నిజాం నిరంకుశత్వం నుంచి విముక్తి కలిగించారు. అలాగే.. 2014 జూన్ రెండో తేదీన ఏర్పడిన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికైన కల్వకుంట్ల చంద్రశేఖరరావు కూడా.. కాళేశ్వరం కట్టానని, కల్యాణలక్ష్మి ఇచ్చానని, సచివాలయం కట్టానని, ప్రగతిభవన్ నిర్మించుకున్నానని అధికార గర్వంతో విర్రవీగి.. తన వారసత్వాన్ని తెలంగాణ ప్రజల నెత్తిమీద రుద్దటానికి, కట్టుబానిసలుగా మార్చటానికి ప్రయత్నించారు. ఆనాడు ఖాసీం రిజ్వీని అడ్డుపెట్టుకొని నిజాం నవాబు ఎలాంటి దారుణాలకు ఒడిగట్టాడో.. కేసీఆర్ కూడా తెలంగాణ రాష్ట్రంలో ప్రభాకర్‌రావు అనే ఖాసీం రిజ్వీని అడ్డం పెట్టుకొని ప్రజల ఛీత్కారానికి గురయ్యారు. విజ్ఞులైన తెలంగాణ ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని ఎన్నికల్లో అంతమొందించారు. నూటికి నూరుశాతం ఇద్దరిలో సారూప్యత ఉంది. కేసీఆర్- నిజాం.. పేర్లు మాత్రమే వేరు. విధానాలు, ఆలోచనలు ఇద్దరివీ ఒక్కటే" అని రేవంత్ అన్నారు.

సాంస్కృతిక, సంక్షేమ, పరిపాలనా విధానాలు

సహజసిద్ధంగా, వారసత్వంగా ఏర్పడిన సంస్కృతిపై దాడిచేసి కొత్త సంస్కృతిని నెలకొల్పాలనే ధోరణిలో నియంతృత్వ పాలకులు గతంలో కొందరు ఉండేవారని సీఎం రేవంత్ తెలిపారు. కేసీఆర్ కూడా అదే తరహాలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాలగర్భంలో కలిపేశారని ఆరోపించారు. "ఉద్యమంలో టీజీ ఉంటే తెలంగాణ వచ్చాక కేసీఆర్ టీఎసను తీసుకొచ్చారు. తెలంగాణ తల్లి అంటే.. ఆయన కుటుంబ సభ్యురాలి మాదిరిగానే ఉండాలనే విధానాన్ని అమలు చేసి సంస్కృతిపై దాడి చేశారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర ఏర్పాటు తర్వాత నిషే?ధించారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో రాచరికపు పోకడలు, జమీందారీ విధానాలనే కేసీఆర్ పొందుపరిచారు. కొందరు కవులు, కళాకారులను తన గడీలో బంధించి దొరగారి భుజకీర్తులను శ్లాఘించుకున్నారు. అందుకే టీఎసకు బదులుగా టీజీని తీసుకొచ్చినం! జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించాం.

ముఖ్యమంత్రి సహా మంత్రులంతా ప్రజలకు అందుబాటులో ఉంటున్నం. సంక్షేమం, అభివృద్ధిని కూడా పక్కా ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తున్నాం" అని రేవంత్ వివరించారు.

రాష్ట్రంపై రూ.9 లక్షల కోట్ల అప్పుల కుంపటి..

పౌరసరఫరాల సంస్థలో రూ.60 వేల కోట్ల అప్పులున్నాయని, విద్యుత్తు సంస్థలపై రూ.81 వేల కోట్ల అప్పు ఉందని, మరో రూ.20-25 వేల కోట్ల మొండి బకాయిలు ఉన్నాయని సీఎం రేవంత్ తెలిపారు. అన్ని లెక్కలూ తీస్తే స్థూలంగా రూ.9 లక్షల కోట్ల అప్పుల కుంపటి రాష్ట్ర ప్రజలపై ఉందని వెల్లడించారు. "2014 జూన్ 2న తెలంగాణ ఏర్పడినప్పుడు.. ఈ రాష్ట్రం ఏడాదికి చెల్లించాల్సిన అప్పు రూ.6 వేల కోట్లు ఉండేది. మొన్న 2023 డిసెంబరు 7న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు లెక్క చూస్తే.. ఏడాదికి రూ.64 వేల కోట్ల అప్పు చెల్లించాల్సి వస్తోంది. ఇప్పుడది రూ.70 వేల కోట్లకు పెరిగింది. 600 శాతం అప్పులు చెల్లించే పరిస్థితి కేసీఆర్ కల్పించారు. ప్రతి నెలా జీతభత్యాలు, పెన్షన్లు, ప్రభుత్వ నిర్వహణ కోసం అన్నీ కలిపి ఏటా రూ.1.20 లక్షల కోట్లు మార్చి నెలాఖరుకు వెచ్చించాల్సి ఉంటుంది. ప్రతి నెలా తక్కువలో తక్కువగా రూ.11 వేల కోట్లు అవసరమవుతున్నాయి. ఆర్థిక నిబద్ధతతో పనిచేస్తున్నాం" అని అన్నారు.

నీ ఇంటిపేరు తన్నీరు ఉన్నంత మాత్రాన.. నీవు పన్నీరు కాదు!

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చాలా విభాగాల్లో విష పురుగులు, గంజాయి మొక్కలను నాటారని, ఆ గంజాయి మొక్కలు పరిమళాలు వెదజల్లుతూనే ఉన్నాయని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. "విద్యుత్తు సంస్థలకు ముందుగా సబ్సిడీ చెల్లించిన తర్వాతే.. జీరో బిల్లులు ఇవ్వాలని తెలంగాణ విద్యుత్తు రెగ్యులేటరీ కమిషన్ ప్రభుత్వానికి నోటీసు ఇచ్చింది. ఆ మేధావిని నేను అడుగుతున్నా. ఇన్ని రోజులు ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంటు ఇస్తే.. ఏ రోజైనా ఇలాంటి ఆదేశం ఇచ్చావా? నీ జాతి బుద్ధి ఇంకా పోనిచ్చుకోవడంలేదు. నీ ఇంటిపేరు తన్నీరు ఉన్నంత మాత్రాన.. నీవు పన్నీరు అనుకుంటున్నావా? కేసీఆర్ ప్రభుత్వం 40 వేల కోట్ల విద్యుత్తు సబ్సిడీలకు బొక్క పెడితే ఈ తన్నీరు (ఈఆర్‌సీ చైర్మన్ తన్నీరు శ్రీరంగారావు) కళ్లకు కనిపించలేదా? తన్నీరూ.. గుర్తుపెట్టుకో! నీవు కూడా ఎక్కువసేపు ఆ కుర్చీలో కూర్చోలేవు. యథాలాపంగా ఉన్నప్పుడు వేటు వేద్దామనుకుంటున్నావేమో! అలా కుదరదు. అందుకే ఈ గంజాయి మొక్కలను ఏరిపారేస్తున్నా. పేదలకు గృహజ్యోతి జీరో బిల్లు పథకాన్ని అమలు చేయటానికి, ఉచిత్ విద్యుత్తు అమలు చేయటానికి ఎవరు అడ్డొచ్చినా.. అడ్డం తొలగించుకొని ముందుకెళ్తాం" అని సీఎం ప్రకటించారు.

విలేకరులు అడిగిన ప్రశ్నలకు సీఎం రేవంత్ సమాధానాలు..

రైతుబంధులో 5 ఎకరాల వరకు 62 లక్షల మందికి ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. భవిష్యత్తులో అమలు చేసే రైతు భరోసా పథకంలో.. గుట్టలు, చెట్లు, పుట్టలు, రాళ్లు, రప్పలు, లేఅవుట్లు, బంగళాలకు ఇచ్చేదిలేదు. అనర్హులుంటే సర్వే చేసి ఆ భూములు తొలగిస్తాం. ఈ మధ్య మీ 'ఆంధ్రజ్యోతి'లో కూడా కథనాలు రాశారు. జాతీయ రహదారి రోడ్ల కింద పోయిన భూములకు కూడా రైతుబంధు ఇస్తున్నారని! అవన్నీ తొలగిస్తాం.

రాష్ట్రంలో జీఎస్టీ ఆదాయం పెరుగుతోంది. మొదటి నెలలో రూ.289 కోట్లు, రెండో నెల రూ. 500 కోట్లు పెరిగింది. ఈ నెల రూ.700 కోట్లు పెరుగుతుంది. వచ్చే మూడు నెలల్లో ప్రతి నెలా జీఎస్టీలో రూ.1,000 కోట్ల ఆదాయం అదనంగా వస్తుంది. పన్ను ఎగవేతదారులను వదిలిపెట్టేదిలేదు. ఎక్సైజ్‌లోనూ ఇలాంటివి జరుగుతున్నాయి. లెక్కలు చూస్తే ఒక్క ఏడాది పన్నులో తేడా రూ.200 కోట్ల నుంచి రూ.300 కోట్లు వచ్చింది. ఐదేళ్ల లెక్క తీస్తే ఇంకా పెరుగుతుంది. ఏడాదికి రూ.12 వేల కోట్ల జీఎస్టీ ఆదాయం పెరిగితే.. ఆ నిధులను సంక్షేమ పథకాలకు ఖర్చు పెడతాం.

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై ఎన్‌డీఎసఏ విచారణ కొనసాగుతోంది. జ్యుడీషియల్ విచారణకు కూడా ఆదేశించాం. ఆ నివేదికల ఆధారంగానే చర్యలు తీసుకుంటాం. కక్షసాధింపు చర్యలు ఉండవు. కేసీఆర్ కుటుంబానికి అధికారం కోల్పోవడమే శిక్ష.

ఎన్నికల వ్యూహం మాకు స్పష్టంగా ఉంది. గ్రేటర్ పరిధిలో 4 ఎంపీ సీట్లు, రాష్ట్రంలో 14 కు పైచిలుకు సీట్లు ఎలా గెలవాలో మాకంటూ ఓ ప్రణాళిక ఉంది. ఏపీలోనే కాదు.. గతంలో కేరళలో కూడా ప్రచారానికి వెళ్లిన. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఏపీకి వెళ్లిన! ఈ రోజు మహారాష్ట్ర వెళ్తున్న.

బీజేపీకి రాష్ట్రంలో 8 ఎమ్మెల్యే సీట్లు మాత్రమే ఉన్నాయి. బీఆర్ఎసకు 38 సీట్లు ఉన్నాయి. రెండు పార్టీలు కలిసినా మ్యాజిక్ ఫిగర్ చేరుకునే అవకాశం లేదు. కానీ, ఎందుకు మా ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కుట్రలు చేస్తున్నారో అర్థంకావడంలేదు. ఇకమీదట ఉపేక్షించేది లేదు. మాల్ మసాలా అంతా రెడీగా ఉంది. ఎలా అంటే అలా సమాధానం చెప్పడానికి రెడీగా ఉన్నా.

మేం పదేళ్లు అధికారంలో ఉంటామనే భరోసాతో ఉన్నాం. ఆ తర్వాత కూడా ప్రజలు ఆశీర్వదిస్తే కొనసాగుతాం. అయితే అభివృద్ధికి ఐదేళ్లకు, పదేళ్లకు రోడ్ మ్యాప్ రూపొందించటం సరైన చర్య కాదు. అందుకే మేం వైబ్రెంట్-2050 అనే లక్ష్యం పెట్టుకున్నాం. 25 ఏళ్ల ముందుచూపుతో మెగా మాస్టర్ ప్లాన్ తయారుచేస్తున్నాం. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగానికి కూడా ఎలాంటి ఢోకా లేదు. ఎన్నికల సమయంలో కాస్త స్తబ్ధుగా ఉండటం సహజం. పార్లమెంటు ఎన్నికల తర్వాత మళ్లీ పుంజుకుంటుంది. భవిష్యత్తులో మేడ్చల్ వరకు కూడా మెట్రోరైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తాం.

ఈ రోజు ఒక గేటు ఓపెన్ చేసిన. ఒక సిటింగ్ ఎమ్మెల్యే, సిటింగ్ ఎంపీ గేటు తెరుచుకొని వచ్చేశారు. అవతలి వైపు ఖాళీ అయ్యేదాకా అలాగే ఉంటది. అయితే చేరికలపై కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంటుంది. చేరికలతో ఉపయోగం ఉందా? లేదా? స్థానిక పరిస్థితులేంటి? సామాజికవర్గాలేంటి? బలాబలాలేంటి? అనే అంశాలపై పార్టీ చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటుంది. కొత్తగా పార్టీలో చేరినవారు.. వచ్చీరాగానే అధికారాన్ని చెలాయించే పరిస్థితి ఉండదు. ఏఐసీసీ అధ్యక్షుడి ఆదేశాల మేరకు చేరికలు, ఎన్నికల్లో పోటీకి టికెట్లు సెంట్రల్ ఎలక్షన్ కమిటీ నిర్ణయిస్తుంది.

సీఎం రేవంత్ సమాధానాలు..

కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత మంత్రివర్గ కూర్పు, ప్రభుత్వ విప్‌లు, ముఖ్యమంత్రి పేషీ సహా చీఫ్ సెక్రటరీల నుంచి ప్రిన్సిపల్ సెక్రటరీల వరకు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్ల నియామకాల్లో సామాజిక సమతుల్యతను పాటించాం. సామాజిక న్యాయానికి మారుపేరుగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి వందల కోట్లకు పరిమితం కాలేదు. రూ.వేల కోట్లకు పెరిగిపోయింది. అవినీతి, అక్రమాలపై విచారణ సంస్థలు నివేదిక ఇచ్చిన తర్వాత ఆ వివరాలు వెల్లడిస్తాం. అక్రమార్కులను వదిలేది లేదు. గతంలో ఏసీబీ నామమాత్రంగా పనిచేసేది. ఇప్పుడు ఏసీబీ దూకుడుగా పోతోంది. అవినీతిపరులపై రాజ్యాంగబద్ధంగా చర్యలు తీసుకుంటాం.

అమ్మగారు లేరు కదా.. బతుకమ్మ పండుగ ఎలా జరపాలి? అని కొందరు ఆందోళన చెందుతున్నట్లుగా కనిపిస్తోంది. బతుకమ్మను వ్యాపారంగా, సహజమైన పూల నుంచి ప్లాస్టిక్ పూల బతుకమ్మగా మార్చింది కూడా కేసీఆర్ కుటుంబమే. ఈసారి ప్లాస్టిక్ పూలతో బతుకమ్మ ఆడేటోళ్లు లేకపోవచ్చు. బతుకమ్మలు, బోనాలు, ఇతరత్రా పండుగలు.. ఎవరున్నా, ఎవరు లేకపోయినా కొనసాగుతూనే ఉంటాయి.


ఈ ఏడాది వర్షాలు తక్కువగా పడటంతో భూగర్భ జలాలు పడిపోయాయి. తాగునీటి, సాగునీటి సమస్యలు అక్కడక్కడ వస్తున్నాయి. వాటిని పరిష్కరిస్తున్నాం. బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నంత పరిస్థితి రాష్ట్రంలో లేదు. కొందరు నేతలు లైన్‌మెన్లకు ఫోన్‌చేసి విద్యుత్తు సరఫరా నిలిపివేయిస్తున్నారు. అందుకే కొందరు సైకో ఫ్యాన్స్‌పై చర్యలు తీసుకున్నాం. నీరు, కరెంటు సరఫరా నిలిపివేస్తే ఉపేక్షించేదిలేదు.

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే జీవోలు ఏవీ కూడా దాచిపెట్టాల్సిన అవసరం మా ప్రభుత్వానికి లేదు. జీవోలు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తాం. కొద్దిరోజుల్లో సమాచార హక్కు కమిషనర్లను నియమిస్తాం
ధరణి పోర్టల్ గతంలో ఒక ప్రైవేటు సంస్థ చేతిలో ఉండేది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో ఉండే 'సీజీజీ' అనే సంస్థకు అప్పగించినం. పోర్టల్ సమస్యలు, అప్పటి ప్రభుత్వ నిర్ణయాలపై విచారణకు ఒక కమిటీ వేసినం. 2014కు ముందు భూములు ఎవరి పేర్లపై ఉన్నాయి? ఆ తర్వాత ఎలా మార్పు చెందుతూ వచ్చాయి? అధికార దుర్వినియోగం ఎలా జరిగింది? అనే అంశాలపై విచారణ పూర్తికాగానే చర్యలు తీసుకుంటాం.
ఈటలకు చిత్తశుద్ధి ఉంటే.. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ జరిపించాలి. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఆర్ఎస్ చేరతాడని అనుకోవడంలేదు. టీఎసపీఎస్సీ చైర్మన్‌గా ప్రవీణ్‌కుమార్‌ను నియమిస్తానని ఆఫర్ ఇచ్చిన. 15 రోజులు జాప్యం కావడానికి ఇదో కారణం. కానీ, ప్రవీణ్‌కుమార్ అంగీకరించలేదు.

# కుప్పకూలిన రాష్ట్రాన్ని.. కలిసి నిలబెడతాం

ప్రపంచ వేదికపై భారత్ దూసుకుపోతోందన్నారు. ప్రజలు అవకాశమిస్తే ఈ అభివృద్ధిని ఈ రాష్ట్రంలో కూడా చూపించి వారి జీవితాల్లో వెలుగులు తెస్తామని, మార్పు చూపిస్తామని ప్రకటించారు. ఎన్డీయేలో టీడీపీ చేరిన తర్వాత తొలిసారి పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఉమ్మడి భారీ బహిరంగ సభలో మోదీ సమక్షంలో ఆయన ప్రసంగించారు. జగన్మోహన్‌రెడ్డి పాలనపై నిప్పులు చెరిగారు. మోదీని ప్రశంసల్లో ముంచెత్తారు. కక్ష, విధ్వంసం, అవినీతి, దోపిడీలకు జగన్ పర్యాయ పదమన్నారు. మోదీ అంటే సంక్షేమం.. అభివృద్ధి.. సంస్కరణ.. ఆత్మవిశ్వాసంగా పేర్కొన్నారు. విడిపోయిన రాష్ట్రానికి అమరావతి రూపంలో ఒక మంచి రాజధాని నగరం నిర్మించుకోవాలని ప్రయత్నిస్తే.. జగన్ మూడు ముక్కలాట పేరుతో సర్వనాశనం చేశాడని ధ్వజమెత్తారు. అమరావతి పూర్తయి ఉంటే దేశంలో ఏపీ నంబర్ వన్ రాష్ట్రంగా మారేదన్నారు. పోలవరాన్ని గోదావరిలో కలిపాడని.. లాండ్, శాండ్, వైన్, మైన్ సహా దేనినీ వదిలిపెట్టకుండా అడ్డగోలుగా దోచుకున్నాడని.. పనికిమాలిన మద్యంతో ప్రజల ప్రాణాలు తీసి అందులో కూడా జేబులు నింపుకొన్నాడని విమర్శించారు. తన ఆదాయం పెంచుకోవడానికి ఎంత దుర్మార్గానికైనా వెనుకాడలేదన్నారు. రాష్ట్రంలో రాబోతున్న మార్పునకు బొప్పూడి సభ అద్దం పడుతోందని.. గెలుపు ఎన్డీయేదేనన్నారు. మోదీకి అండగా నిలుస్తామని ఈ సభలోని యువత, ఆడబిడ్డలు చప్పట్లు కొట్టాలని.. ఇళ్లలో టీవీల ముందు ఉన్నవారికి కూడా అవి వినిపించాలని పిలుపిచ్చారు. సభకు హాజరైన జనం చప్పట్లతో మార్మోగించారు. చంద్రబాబు ఇంకా ఏమన్నారంటే..
జీవితాల్లో ఆనందమే లేదు..
ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో పరిశ్రమలు లేవు. పెట్టుబడులు లేవు. అభివృద్ధి లేదు. ఉపాధి లేదు. కనీసం రోడ్లు వేసే దిక్కు కూడా లేదు. ప్రజల జీవితాల్లో ఆనందం అనేదే లేకుండా చేశారు. విధ్వంస విధానాలతో రాష్ట్రాన్ని కూల్చేశారు. బంగారం లాంటి రాష్ట్రాన్ని జగన్ చీకటిమయం చేశాడు. జగన్ అధికార దాహానికి సొంత బాబాయి కూడా బలయ్యాడు. వైసీపీ పునాదులు రక్తంతో తడిచాయని, జగన్ పార్టీకి ఓట్లు వేయొద్దని సొంత చెల్లెళ్లే రోడ్డెక్కి పిలుపిచ్చే పరిస్థితులు వచ్చాయంటే ప్రజలు అర్థం చేసుకోవాలి. రాష్ట్రంలో యువత, రైతులు, పేదలు, మహిళలు.. ఇలా ప్రతి వర్గం తీవ్రంగా నష్టపోయింది. పనికిమాలిన పాలనతో ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా దెబ్బతినిపోయింది. దేశంలో ఎన్డీయేకి 400 లోక్‌సభ సీట్లు ఖాయం. ఏపీలోని మొత్తం పాతిక ఎంపీ సీట్లు గెలిపించి ఎన్డీయేను బలోపేతం చేయాలి. మోదీ నాయకత్వంలో దేశం ముందుకు వెళ్తోంది. ఏపీని కూడా అదే మాదిరిగా ముందుకు తీసుకెళ్దాం. ఇది రాష్ట్ర పునర్నిర్మాణ సభ. ప్రజల గుండె చప్పుడు మొత్తం దేశానికి వినిపించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమం.
మోదీ మహాశక్తి..

ప్రధాని, ప్రగతివాది మోదీకి ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల తరఫున స్వాగతం. ఆయన ఒక వ్యక్తి కాదు. మన దేశాన్ని విశ్వ గురుగా నిలిపిన మహా శక్తి. ప్రపంచం మెచ్చిన నాయకుడు. అన్న యోజన, ఆవాస్ యోజన, కిసాన్ యోజన, ఆయుష్మాన్ భవ, జలజీవన్ మిషన్ వంటి కార్యక్రమాలతో సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చారు. సబ్ కా సాత్... సబ్ కా వికాస్ నినాదంతో దేశ ప్రజలకు నమ్మకం కలిగించారు. కరోనా సమయంలో ఎంతో శ్రమించి మనందరి ప్రాణాలు కాపాడారు. వంద దేశాలకు వ్యాక్సిన్ పంపారు. ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న మన ఎకానమీని పదేళ్లలో ఐదో స్థానంలోకి తెచ్చారు. రాబోయే రోజుల్లో మన దేశం అమెరికా, చైనాల తర్వాత మూడో స్థానంలో నిలబడబోతోంది. వికసిత భారత్ మోదీ కల. వికసిత ఆంధ్రప్రదేశ్ మన లక్ష్యం. దేశం వేగంగా పరిగెడుతున్నప్పుడు ఆ అవకాశాలను అందిపుచ్చుకుని మన రాష్ట్రం కూడా ముందుకెళ్లాలి. పేదరికం లేని దేశం ఆయన ఆశయం. మన కోరిక కూడా పేదరికం లేని రాష్ట్రం. దేశానికి సరైన సమయంలో సరైన వ్యక్తి నాయకత్వం లభించింది. రాష్ట్ర విభజన తర్వాత నష్టపోయిన రాష్ట్రాన్ని ఆదుకోవడానికి మోదీ చేయూతనిచ్చారు. 11 జాతీయ విద్యా సంస్థలను ఇచ్చారు. అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. క్రమశిక్షణను మనం ఆయన నుంచి నేర్చుకోవాలి. ఈ సభలో విద్యుత్ టవర్లపై నిలబడిన కార్యకర్తలను చూసి ఆయన వెంటనే స్పందించి లేచి వచ్చి వారిని వెంటనే అక్కడ నుంచి దిగిపోవాలని అభ్యర్థించారు. వారికి ఏ ప్రమాదం జరగకూడదన్నది ఆయన ఆకాంక్ష. జై ఏపీ.. జై భారత్, జైహింద్



## రేవంత్, భట్టి ప్రయాణిస్తున్న విమానంలో

# సాంకేతిక లోపం

శంషాబాద్ రూరల్, మార్చి 17(అక్షరం న్యూస్):
సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మరికొంత మంది ప్రముఖులు ప్రయాణిస్తున్న ఇండిగో విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ఈ విషయాన్ని టేకాఫకు ముందే పైలెట్లు గుర్తించడంతో పెను ప్రమాదం తప్పింది. విశ్వసనీయ వర్గాల కథనం ప్రకారం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు ముంబై వెళ్లాల్సిన ఇండిగో 6ఈ5099 విమానం ప్రధాన రన్‌వే దగ్గరకు వెళ్లింది. టేకాఫ్ సమయంలో ఇంజన్‌లో సమస్య ఉన్నట్లు గుర్తించిన పైలెట్లు విమానాన్ని అక్కడే ఆపారు. ఇంజన్ ఓవర్ హీట్ సమస్యతో ఏసీ పనిచేయలేదు. దీంతో సీఎం, డిప్యూటీ సీఎంతో ప్రయాణిస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రి పొన్నం ప్రభాకర్, పలువురు ప్రముఖులు, ఇతర ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. ఎయిర్‌లైన్స్ సిబ్బంది.. ఇంజనీర్లను పిలిచి సమస్యను పరిష్కరించారు. విమానం సాయంత్రం 4.30 గంటలకు ముంబై వెళ్లినట్లు తెలుస్తోంది. విమానం రెండు గంటలు ఆలస్యం కావడంతో ఎయిర్‌లైన్స్ అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

## తెలంగాణలో వడగండ్ల వానలు..

తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగండ్లు వానలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది.ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, భువనగిరి, ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను ప్రకటించింది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశాలున్నాయని తెలిపింది. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది.మంగళవారం నుంచి బుధవారం కరీంనగర్, నల్గొండ, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. బుధవారం నుంచి శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్న పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## బీజేపీలో చేరిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే

# ఆరూరి రమేష్

ఉన్న రమేశ్.. శనివారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. కాగా, బీఆర్ఎస్ పార్టీని వీడనున్నారనే ప్రచారం తర్వాత ఇటీవల మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ముఖ్య నేతలు ఆయనను కలిసి బుజ్జగించే ప్రయత్నం చేశారు.అంతేగాక, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దగ్గరకు తీసుకెళ్లి సముదాయించినా ఫలితం లేకపోయింది. ఆరూరి రమేష్ బీజేపీ తరపున వరంగల్ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉండే అవకాశం ఉంది. ఈ మేరకు బీజేపీ నుంచి ఆయనకు హామీ లభించినట్లు తెలిసింది. బీజేపీ ప్రకటించే వచ్చే జాబితాలో ఆరూరి పేరు రానున్నట్లు తెలుస్తోంది.ఆరూరి రమేశ్ పార్టీలో చేరిన తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై మరోసారి స్పందించారు. కవిత అరెస్టు బీజేపీ పార్టీకి, ప్రభుత్వానికి గానీ వ్యకిగత సంబంధం లేదని స్పష్టం చేశారు. ఏ కుటుంబనైనా, రాష్ట్రమైనా, బీజేపీ కార్యకర్తలైనా అవినీతి పరులైతే వదిలే ప్రసక్తే లేదని చెప్పారు.'లిక్కర్ బిజినెస్‌తో బినామీ పేర్లతో వ్యాపారాలు చేసింది వాళ్లు. విమర్శలు మాత్రం బీజేపీ పైనా కవిత పీఏలు గాని, బినామీలు అప్రూవర్‌గా మారి వివరాలు ఇస్తున్నారు. ఈడీ ఇండిపెండెంట్ సంస్థ దానికి అన్ని అధికారాలు ఉంటాయి' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తప్పు చేసిన వారికి శిక్ష పడుతుందని అన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చే దమ్ము బీజేపీకి లేదు

ముంబై, మార్చి 17: బీజేపీదంతా హడావుడేనని.. రాజ్యాంగాన్ని మార్చేంత దమ్ము ఆ పార్టీకి లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రజలు, న్యాయం తమవైపే ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్నది రెండు పార్టీల మధ్య పోరాటం కాదని, సిద్ధాంతాల సమరమని వ్యాఖ్యానించారు. ఓ వ్యక్తికి అన్నీ తెలిసినట్లుగా చూపుతూ కేంద్రీకృత పాలన సాగించాలనేది బీజేపీ విధానం అయితే, దీనికి పూర్తి భిన్నంగా తమది వికేంద్రీకరణ విధానమన్నారు. ప్రజల గొంతు వినాలని భావిస్తామని తెలిపారు. పార్లమెంటులో తమకు మూడొంతుల మెజారిటీ ఉంటే రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ బీజేపీ నేత అనంత్ హెగ్డే చేసిన వ్యాఖ్యల నేపథ్యంలోనే రాహుల్ స్పందించారు. మణిపూర్ నుంచి జనవరి 14న చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర 63వ రోజైన శనివారం మహారాష్ట్ర రాజధాని ముంబైలో ముగిసింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మారకమైన చైతన్య భూమి వద్ద రాజ్యాంగ పీఠికను పఠించారు. నగరంలో జాతిపిత గాంధీజీ నివసించిన మణి భవన్ నుంచి ఆగస్టు క్రాంతి మైదాన్‌కు ఆదివారం నిర్వహించిన న్యాయ సంకల్ప పాదయాత్రలో రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పాదయాత్రలో.. శివాజీ పార్క్‌లో జరిగిన ఇండియా కూటమి బహిరంగ సభలో రాహుల్ ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. "మోదీ, ఆరెస్సెసలు.. జ్ఞానం ఒక వ్యక్తికే ఉన్నాయని భావిస్తాయి. రైతుల, కార్మికులు, నిరుద్యోగులకు తెలివి లేదనుకుంటాయి. ఐఐటీ డిగ్రీ ఉన్నంతనే ఓ వ్యక్తికి రైతు కంటే ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని భావించలేం" అని వ్యాఖ్యానించారు. ఈవీఎంలు, ఈడీ, సీబీఐ, ఐటీ విభాగాలు లేకుండా మోదీ ఎన్నికలకు వెళ్లలేరని విమర్శించారు. "56 అంగుళాల ఛాతీ అని చెప్పుకొనే మోదీ ఓ డొల్ల మనిషి. మహారాష్ట్రలో ప్రభుత్వాన్ని పడగొట్టారు. మహారాష్ట్ర నేత ఏకంగా సోనియాగాంధీ వద్ద కంటతడి పెట్టుకున్నారు.
ఈ శక్తులతో పోరాడలేకపోయానని వాపోయారు. మేము వీవీప్యాట్ స్లిప్పులనే లెక్కించాలని ఈసీఐని కోరాం. కానీ, మా వినతిని పట్టించుకోలేదు" అని రాహుల్ పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, విద్వేషాలను ఎత్తిచూపేందుకే 'భారత్ జోడో యాత్ర'లను నిర్వహించినట్లు వివరించారు. తమిళనాడు సీఎం, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి ఘనవిజయం సాధించి, కేంద్రంలో అధికారాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. "మేము లౌకిక, సమ్మిళిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. ఎలక్టోరల్ బాండ్లతో బీజేపీ అవినీతి బయటపడింది. కమలదళం నాశనం చేసిన భారతదేశ ఆత్మను పరిరక్షించే ప్రయత్నమే రాహుల్‌గాంధీ జోడో యాత్ర" అని పేర్కొన్నారు. తమ కూటమికి 'ఇండియా' అని నామకరణం చేసినప్పటి నుంచి.. బీజేపీ ఆ పదాన్నే ఉచ్చరించడం మానేసిందన్నారు. విపక్ష నేతలపై 'అవినీతి' ముద్ర వేయడానికి మోదీ ప్రయత్నిస్తున్నారని, ఎలక్టోరల్ బాండ్లు బీజేపీనే అవినీతి పార్టీ అని నిరూపించాయని, ఆ పార్టీది 'వైట్‌కాలర్' కరప్షన్ అని ఆరోపించారు. ఎన్సీపీ(పవార్ వర్గం) అధినేత శరద్‌పవార్ మాట్లాడుతూ బీజేపీ తప్పుడు హామీలతో ప్రజలను వంచించిందన్నారు. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ.. తమ(ఇండియా కూ టమి) పోరాటం మోదీపైనో.. అమిత్‌షాపైనో కా దని, 'విద్వేష సిద్ధాంతం'పైనే అని అన్నారు. ప్ర జలు ఏకమైతే.. నియంతృత్వం అంతమవుతుందని శివసేన(ఠాక్రేవర్గం) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే అన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా, పీడీపీ నాయకురాలు మహబూబా ముఫ్తీ, ఝార?ండ్ మాజీ సీఎం, జేఎంఎం నేత హేమంత్ సోరెన్ సతీమణి కల్పన, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి ప్రియాంక, మహాత్మాగాంధీ ముని మనవడు తుషార్ గాంధీ, అంబేడ్కర్ మనవడు, వంచిత్ బహుజన్ అఘాడీ(వీబీఏ) చీఫ్ ప్రకాశ్ అంబేడ్కర్, ఇండియా కూటమిలోని పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ రాలేదు. అయితే.. ఓ లేఖను తన ప్రతినిధులతో పంపారు. రాహుల్ అరుదైన వ్యక్తి అని, ఎన్నికల్లో ప్రజలు బీజేపీని ఓడిస్తారని అఖిలేశ్ పేర్కొన్నారు.

# కార్మిక క్షేత్రంలో అలుపెరుగని కార్మిక నాయకుడు జనకుడు.

**జనక్ ప్రసాద్‌ను తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించిన రాష్ట్ర ప్రభుత్వం.**






**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 17/అక్షరం న్యూస్:**
ఖమ్మంలో పుట్టి, ప్రస్తుత మందమర్రి, గోదావరిఖని ప్రాంతంలో గత 45 ఏళ్లుగా నివాసం ఉంటున్న బి. జనక్ ప్రసాద్ నిరాడంబరమైన వ్యక్తి నుంచి ప్రముఖ కార్మిక నాయకుడిగా ఎదిగారు. చిన్నప్పటినుంచి చదువులో రాణిస్తూ, ఎం.ఏ ఎకనామిక్స్‌లో పట్ట బద్రులయ్యారు. జనక్ ప్రసాద్ ప్రయాణం 1978లో సింగరేణిలో సాధారణ క్లర్క్ గా జీవనం ప్రారంభమైంది, కానీ డాక్టర్ సంజీవ రెడ్డి ఆశీర్వాదంతో అతను ప్రపంచంలోనే అతిపెద్ద కార్మిక సంఘంలో కీలక నాయకుడిగా ఎదిగాడు. మొదట సిక్కా ను స్థాపించి ఆతరువాత 1988లో సాజక్ యూనియన్ ఏర్పాటును ప్రారంభించాడు, దాదాపు 19 క్రాఫ్ట్ యూనియన్‌లను ఏకం చేసి, జాతీయ సంఘాలకు దీటుగా తన యూనియన్ యాజమాన్యం తో అగ్రిమెంట్ లో పాల్గొనేలా పరిస్థితి తీసుకువచ్చారు, ఇది మేనేజ్‌మెంట్‌లో కలకలం రేపింది.

రాజీవ్ గాంధీ తో ప్రయాణం ..
1983 నుండి 1991 వరకు రాజీవ్ గాంధీతో సన్నిహిత అనుబంధం జనక్ ప్రసాద్ ప్రస్థానం లో ముఖ్యమైన అంశాలలో ఒకటి. ఆయన నాయకత్వంలో యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన శిక్షణ తరగతులు నిర్వహించి రాజీవ్ గాంధీ మెప్పు పొందారు.
వైయస్సార్ తో ప్రయాణం .
1980 నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణించే వరకు ఆయనతో సన్నిహిత బంధాన్ని కూడా పంచుకున్నారు వైఎస్సార్ పార్టీ అధికార ప్రతినిధి గా ప్రతి రోజూ మీడియా లో వేలకు పైగా టీవీ డెబిట్ లలో పాల్గొన్నారు. ఐ ఎన్ టి ఎస్ ఐ నాయకుడిగా, జనక్ ప్రసాద్ దాదాపు ఎనిమిది దేశాలలో అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ ఎల్ ఓ) నిర్వహించిన సమావేశాలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాడు.
సింగరేణి ను సంక్షోభంలో నుండి కాపాడటం లో జనక్ ప్రసాద్ పాత్ర ..
1990వ దశకంలో బి ఐ ఎఫ్ ఆర్ వెళ్లినప్పుడు జనక్ ప్రసాద్ ప్రధాని పీవీ నరసింహారావు తో మాట్లాడి 400 కోట్ల రూపాయలను మంజూరు చేపించారు. ఆ తర్వాత వచ్చిన టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు తో కూడా చర్చించ 665 కోట్ల మారటోరియం మంజూరు చేయించిన ఘనత తనది. 1995లో వేజ్‌బోర్డు ఆలస్యమై కార్మికులు ఇబ్బందులు పడుతుంటే వీరోచిత సమ్మె చేసి అరెస్టు అయి రెండు రోజులు వరంగల్ జైలులో ఉండడం జరిగింది.
ఐ ఎన్ టి యు సి నాయకుడిగా, కోల్ ఇండియా లో కూడా లేని విధంగ సింగరేణి లో 18 భూగర్భ గనులకు మ్యాన్ రైడింగ్, సింగరేణి సంస్థ వ్యాప్తంగా గ్రూప్ గ్రాడుటీ పథకాలను ప్రవేశపెట్టాడు.
తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడక ముందు జనక్ ప్రసాద్ వివిధ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని తరచూ అరెస్టులకు గురయ్యారు.
రాజకీయ ప్రస్థానం .
1985లో, 30 ఏళ్ల వయస్సులో, అతను కాంగ్రెస్ పార్టీ టిక్కెట్‌పై పోటీ చేసాడు, కానీ ఎన్టీఆర్ పట్ల సానుభూతి వల్ల తన ప్రత్యర్థి కెవి నారాయణ చేతిలో సల్ప ఓట్ల తో ఓటమి చెందారు. తన రాజకీయ జీవితంలో, జనక్ ప్రసాద్ ఎనిమిదేళ్ళు ఏపీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా, మూడు సంవత్సరాలు ఆదిలాబాద్ డిసిసి ప్రధాన కార్యదర్శిగా అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించారు.
అతను ఇందిరా గాంధీ నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డు పొందిన కొద్దిమందిలో ఒకడు, ఐ ఎన్ టి యు సి కి ప్రాతినిధ్యం వహిస్తూ కనీస వేతనాల బోర్డులో ఎనిమిదేళ్ల సభ్యునిగా పనిచేశాడు. అదనంగా, అతను ఆంధ్రప్రదేశ్ టెలికాం అడ్వైజరీ బోర్డు సభ్యునిగా కూడా పని చేశారు.
కేంద్ర ప్రభుత్వం జనక్ ప్రసాద్ ని జెపిసిసిఐ శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు గా నియమిస్తే కార్మిక లోకానికి 19% ఇంక్రిమెంట్ సాధించారు. కార్మికుల వాణి అసెంబ్లీ లో వింపించాలని మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం నియోజక వర్గం టికెట్ ఆశించి భంగపడిన పార్టీ నిర్ణయాన్ని గౌరవించి రామగుండం నియోజక వర్గ శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ గెలుపు లో కీలక పాత్ర పోషించడమే కాకుండా కోల్ బెల్ట్ ఏరియా లో ఉన్న అన్ని సీట్లు కాంగ్రెస్ గెలవటం లో జనక్ ప్రసాద్ కృషి మరువలేనిది. అతని సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ నిన్న ప్రకటించిన కొర్పోరేషన్ లలో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించింది. ఆయన నియామకం పట్ల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఐ ఎన్ టి యు సి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మాన కార్యక్రమం చేపడుతున్నారు.

## కాల్వ సుజాత డైనమిక్ లీడర్..

**ఉమ్మడి రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం మాజీ ఉపాధ్యక్షులు కేతేపల్లి భాస్కర్ రావు**





**ఖమ్మం/ తల్లాడ మార్చి 17 (అక్షరంన్యూస్)**
టీపీసీసీ అధికార ప్రతినిధి కాల్వ సుజాత డైనమిక్ లీడర్ అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం మాజీ ఉపాధ్యక్షులు, తల్లాడకు చెందిన కేతేపల్లి భాస్కర్ రావు అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రధమ చైర్మన్ గా ఆమెను నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్య సామాజిక వర్గంలో వెనకబడిన వారి అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఇంకా రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆయన
ఆశాభావం వ్యక్తం చేశారు.

## బోడేపూడి వైద్య శిబిరం

**వరుసగా 105 నేల విజయవంతం..**
**తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి ...**





**ఖమ్మం/ వైరా మార్చి 17 (అక్షరంన్యూస్)**
వైరా: తీవ్ర ఎండల నేపథ్యంలో వివిధ రకాల అనారోగ్యాలకు గురి అయ్యే అవకాశం ఉన్న ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు, డాక్టర్ జట్లా రంగారావు అన్నారు. ప్రతి నేల మూడోవ ఆదివారం వైరా సిపిఎం కార్యాలయం లో జరిగే బోడేపూడి కళానిలయం వైద్య శిబిరం వరుసగా 105 నేల విజయవంతం గా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు ప్రముఖ వైద్యులు జట్లా రంగారావు మాట్లాడుతూ అంతర్జాతీయ నిపుణులు ఈ వేసవిలో తీవ్రంగా వేడి గాలులు బలంగా ఉండే అవకాశం ఉంటుంది అని హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో షుగర్ బీపీ ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న ప్రజలు తగు జాగ్రత్తలతో ఉండాల్సిన అవసరం ఉందని ఉదయం 10 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లో ఎండలోకి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని సూచించారు, తగినన్ని మంచినీళ్లు రోజువారి తీసుకోవాలని అన్నారు. అనారోగ్య సమస్యలు దీర్ఘకాలం వేధించే దానికంటే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, సుంకర సుధాకర్, బొంతు సమత, మాదినేని రజినీ, మాడపాటి సుజాత, గుడిమెట్ల మోహన్ రావు, మల్లెంపాటి ప్రసాద్, పాసంగులపాటి చలపతిరావు, పుప్పాల నాగరాజు, అనుమోలు రామారావు, కంభంపాటి సత్యనారాయణ పూనాటి సూరయ్య మాదినేని ఉదయ్, మందడపు నాగేశ్వరరావు, నిఖిల్,
తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి.

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాపా సుధాకర్





**ఖమ్మం/తల్లాడ మార్చి 17 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండల పరిధిలోని శివాలయందగ్గర గల ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణను ఆదివారం ప్రారంభించారు. సత్యమార్గం సర్వీసెస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణ కేంద్రాన్ని తల్లాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, ఎంపీటీసీ చల్లా తిరుమల దేవితో కలిసి ప్రారంభించారు. అనంతరం కాపా సుధాకర్ మాట్లాడుతూ మహిళల సాధకారిత కోసం సత్యమార్గం సర్వీసెస్ సొసైటీ వారి ఏర్పాటుచేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణను అందరూ వినియోగించుకోవాలని ప్రస్తుత తరుణంలో మహిళలు సొంతంగా ఆర్థికంగా ఎదగటానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మిషన్ శిక్షణను బయట తీసుకోవాలంటే చాలా ఖర్చుతో కూడుకొని ఉన్న పరిస్థితులలో ఉచితంగా శిక్షణ అందించడం అనేది గర్వించదగ్గ విషయం అని తెలిపారు. సత్యమార్గ సర్వీసెస్ సొసైటీ వారి ఖమ్మం నిర్వాహకురాలు శ్రీలక్ష్మి మాట్లాడుతూ పూర్వ రోజులలో మహిళలు తమ కుటుంబ పోషణ కోసం అనేక సమస్యలు ఎదుర్కొన్నారని ప్రస్తుత తరుణంలో మహిళలు కుటుంబ బాధ్యతను మోస్తూ అనేక సమస్యలలో మోయలేని బాధలతో కుటుంబాన్ని నడిపిస్తున్నారు. ఇలాంటి తరుణంలో సత్యమార్గం సర్వీసెస్ సొసైటీ వారు మహిళలకు అండగా మహిళలు స్వయం శక్తి మీద కుటుంబాన్ని పోషించుకోవాలని వారి కంటూ కుటుంబ పోషణకు పని కల్పించాలని ఉద్దేశంతో మహిళలను సమాజంలో ఉన్నత స్థాయికి నడిపించాలని ఉద్దేశంతో సత్యమార్గ సొసైటీని స్థాపించడం జరిగిందని తెలిపారు. కుట్టు మిషన్ శిక్షణ ద్వారా మిషన్ కు సంబంధించిన అన్ని నేర్చుకొని అనేక సదుపాయాలు పొందవచ్చు. శిక్షణ పూర్తి అయిన తర్వాత ఇచ్చే ధ్రువపత్రం అనేక విధాలుగా ఉపయోగపడుతుందని సత్యమార్గం సొసైటీ వారి ద్వారా అనేక సేవా కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమలు నిర్వహిస్తున్నామని కొవ్వొత్తులు తయారీ, శానిటైజర్, పేపర్ సంచులు, బ్యూటిషన్ కు సంబంధించిన అన్ని ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఎంపీటీసీ చల్లతిరుమదేవి మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఎదగాలి, మహిళల సాధికారిత కోసం తమ వంతు సాయ సహకారాలు ఎల్లవేళలా అనిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యమార్గం సర్వీసెస్ సొసైటీ నిర్వాహకులు శ్రీలక్ష్మి, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, ఎంపీటీసీ చల్లా తిరుమలాదేవి, వేము రజిత, ఇమాంబి, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కటికి కిరణ్ కుమార్, మండల నాయకులు చల్లా నాగులు, కాపా మహేష్, జమాల్ శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి






**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 17 /అక్షరం న్యూస్ :/**
నేలకొండపల్లి మండల కేంద్రంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు నిర్వహించిన ఇఫ్తార్ విందులో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలు అత్యంత పవిత్రమైన పర్వదినంగా జరుపుకునే రంజాన్ పండుగ ప్రతీ ఒకరికి సకల శుభాలు కలగచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరి భద్రయ్య, చెర్వు స్వర్ణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కూసుమంచి ఖమ్మం రూరల్ మండలాల్లో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## గొల్ల, కుర్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం చిత్ర పటాలకు పాలాభిషేకం**



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-17(అక్షరం న్యూస్)**
యాదవ్ కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్లముస్తాబాద్ మండల కుర్మ. సంఘము. ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా కుర్మ సంఘము నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల లోపే యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని , కాంగ్రెస్ పాలనలో యాదవులు కురుమలు రాజకీయంగా, పారిశ్రామికంగా ఎదగాలని ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు
తెలిపారు. గొల్ల కుర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల వెనకబడిన యాదవ కుర్మలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని చదువుకున్న యాదవ కుర్మ యువతకు ఉపాధికి కొరకు లోన్ లు రావడం వలన వారికీ ఉపాధి లభిస్తుందని ఏది ఏమైనా కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవవడం హర్షణీయమన్నారు.
ఈ కార్యక్రమం లో కురుమ సంఘము ప్రెసిడెంట్ శీల శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ కంతుల భాస్కర్ జిగిరి కుమార్ శీల ప్రశాంత్ కంతుల బాలయ్య దగ్గు రాజు జిగిరి చంద్రం గంగాల బాలయ్య తదితరులు పాల్గొన్నారు

## పది చదువుతున్న విద్యార్థులకు సూచనలు చేసిన పరికపల్లి శ్రీనివాస్...

**ఖమ్మం/ వైరా మార్చి 17 (అక్షరంన్యూస్)**



రేపటి నుండి మీకు బోర్డ్ ఎగ్జామ్స్ నిర్వహించడం జరుగుతున్నాయి. కావున ముందుగా పరీక్ష కేంద్రానికి గంట ముందు చేరుకునేలా చూసుకోండి, పదో తరగతి పరీక్షల గురించి ఆందోళన చెందకండి, మీ జీవితంలో మొదటిసారిగా
బోర్డు పరీక్షలకు హాజరవుతున్నందున ఒత్తిడిని విద్యార్థులు అదిగమించాలి. సంవత్సరం పాటు ఎదురుచూస్తున్న పరీక్షలు వచ్చేసాయి. ప్రశ్నపత్రం ఇచ్చిన తర్వాత ప్రతి ప్రశ్నను క్షుణ్ణంగా చదవండి, బాగా వచ్చిన ప్రశ్నను ముందుగా ఎంచుకోండి
రాని వాటిని ఆర్డర్ లో టిక్ చేసుకోండి, చేతిరాతను అందంగా ఉండేలా చూసుకోండి. ఈ పరీక్షల్లో గొప్ప మార్కులు సాధించాలి. మీ పరీక్ష పేపర్ కఠినంగా వచ్చినప్పుడు భయపడి ఒత్తిడికి లోనైతే
విలువైన సమయాన్ని కోల్పోయే లాగా పొరపాటు చేయకండి. ప్రశ్నాపత్రం చదివాక, బాగా చక్కని హ్యాండ్ రైటింగ్ తో రాయండి. ముందు రాసిన సమాధానాలు బట్టి దిద్దేవారు మీ తెలివి తేటలు అంచనా వేస్తారు. కావున మీకు మొదటగా మీకు వచ్చిన ప్రశ్నలకు సమాధానం రాయండి. ముఖ్యంగా ప్రశ్న చదువుతున్నప్పుడు ప్రశాంతంగా ఉండండి టెన్షన్ తో చదవకూడదు ఆ సమయంలో టెన్షన్ వస్తే కన్ఫ్యూషన్ రావచ్చు, దాని వలన పరిశీలన అవగాహన మారుతుంది. అందుకే టెన్షన్ రాకుండా చూసుకోండి.. మీలోని భయం పోవాలంటే ఆత్మవిశ్వాసం అవసరం నేను పరీక్షలు బాగా రాయగలుగుతాను అనే దృఢ సంకల్పంతో ఉండాలి తప్పకుండా నేను అనుకున్న ర్యాంకు నాకు వచ్చి తీరుతుంది. అనే ఆత్మ విశ్వాసం ఉండాలి దానికి కావలసిన ధైర్యం నాకుంది అని పదేపదే మీకు మీరే సెల్ఫ్ కాన్ఫిడెన్స్ చేసుకోవాలి. మీకు మీరే ప్రేరణ పొందండి.
పరీక్షల్లో మంచి ఫలితాలు పొందండి. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదుగాలని పై చదువుల కోసం వెళ్లడానికి మంచి అవకాశం ఉంటుంది. మీ శ్రేయోభిలాషిగా నా సూచనలు పాటిస్తారని కోరుకుంటున్నారు.

## కరెంటు షాక్‌తో గేద మృతి..



**ఖమ్మం/వైరా మార్చి 17 (అక్షరంన్యూస్)**
వైరా వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో పామాయిల్ తోట పక్కన కరెంటు స్తంభం పై వైరు తెగి పడటంతో విద్యుత్ షాక్ తగిలి గేదె మృతి. వైరా మున్సిపాలిటీ కి చెందిన దగ్గుల శ్రీనివాసరెడ్డి అనే రైతు గేద అటు వైపు పోతుండగా కరెంటు షాక్ తలిగి చనిపోయింది .సుమారు 1,20,000 రు.ఆస్తి నష్టం జరిగింది అని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది అక్కడికి వెళ్లి పరిశీలించి కరెంటు తిగేను సరిచేశారు. ఆ పొలం వైపు మనుషులు ఉండి ఉంటే పెద్ద ప్రమాదం జరిగేది అని ప్రజలు తెలిపారు.

# ముందస్తు ప్రణాళికతోనే ప్రశాంతంగా ఎన్నికలు

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి: శ్రీనివాస్ ఐపిఎస్





**జ్యోతి నగర్ మార్చి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రాబోయే జనరల్ ఎన్నికల చట్టాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించి అవగాహన కల్పించేందుకు కమిషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులకు రామగుండము పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) ఎన్నికల శిక్షణ సమావేశం రామగుండము పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ .... రానున్న జనరల్ ఎన్నికలకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని దానికి అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని సిపి అన్నారు.

అధికారులంతా ఎన్నికల నియమావళి కి లోబడి పనిచేయాల్సి ఉంటుందని, ఎన్నికల డ్యూటీ చేస్తున్నటువంటి అధికారులు మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ లో గల అంశాలపై, ఎన్నికల బందోబస్తు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, సిబ్బంది మోహరింపు, కేంద్ర బలగాలతో సమన్వయ%శీ% తదితర అన్ని అంశాలపై పోలీసు అధికారులకు స్పష్టత ఉండాలి అన్నారు దానికి అనుగుణంగా పోలీసు అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.రాబోయే ఎన్నికలకు సంబంధించి పోలీస్ అధికారులకు ఎన్నికల నియమావళి పట్ల ఎటువంటి అవగాహనా రాహిత్యం లేకుండా, వారికి గల పలు సందేహాలను నివృత్తి చేసేందుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.ప్రతి ఎన్నికల్లో కొత్త సవాళ్లు ఎదురవుతాయని ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాలకు గుర్తింపు పట్ల స్పష్టత ఉండాలని, ఎన్నికల నిర్వహణలో పోలీస్ పాత్ర భద్రత దళాల మోహరింపు నామినేషన్ దాఖల నుండి ప్రచారం పోలింగ్ రోజు నిర్వహణ తదితర అంశాలపై చేపట్టే ప్రణాళికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమస్యత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద ఎలా శాంతి భద్రతను పర్యవేక్షించాలి, ఎన్నికల నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు చేపట్టవలసిన ప్రత్యేక చర్యలు, ప్రత్యేక బందోబస్తు పై సూచనలు చేశారు.సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని గత ఎన్నికల్లో అమలు చేసిన గుడ్ ప్రాక్టీస్ ను అమలు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ముందే ఈ విధంగా అయినా ప్రణాళిక సిద్ధం చేసుకోవడం వల్ల ఎన్నికల నిర్వహణ మరింత సులభతరంగా ఉంటుందని అన్నారు.

న్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఉత్తమ విధానాలు, పారదర్శకత పాటించాల్సిన అవసరాన్ని వివరించారు.గత ఎన్నికల సంబంధిత నేరాల చరిత్ర ఉన్నవారు, రౌడీషీటర్లు, ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే వారి జాబితా సిద్ధం చేసుకోవాలి. వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారిని సంబంధిత అధికారుల ముందు బైండోవర్ చేయాలి.

ఎన్నికల సమయంలో జైలు నుండి బయటకు వచ్చిన వారి వివరాలు సేకరించాలి. ట్రబుల్ మంగర్స్ పై నిఘా ఉంచాలి వారిని పోలీస్ స్టేషన్ లకు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలిసేన్సేసినల్ కేసులలో నిందితులు, కమ్యూనల్ ఆఫెండర్స్, గొడవలు సృష్టించే వారిని లా అండ్ ఆర్డర్ సమస్య కలింగించే వారిని గుర్తించి బైండోవర్ చేయాలన్నారు. NBWs, మిగిలిన వారిని కూడా గుర్తించి బైండోవర్ చేయాలని ఆదేశించారు.తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నటువంటి ఆయుధ లైసెన్స్ కలిగిన వారి వద్ద నుండి ఆయుధాలను డిపాజిట్ చేపించాలని ఆదేశించారు.ఎన్నికల సమయంలో నగదు, మద్యం అక్రమ రవాణా, అనుమానిత వాహనాల తనిఖీ, పోలింగ్ స్టేషన్ల నిర్వహణ తదితర భద్రతా సంబంధిత అంశాలను సీపీ గారు తెలిపారు.రామగుండం కమిషనర్ పరిధిలోని ఈరోజు నుండి వారం రోజులపాటు పోలీస్ అధికారులకు తరువాత ASI, HC, PC లకు ఎన్నికల సంబంధించి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో రెండు జిల్లాలకు సంబంధించిన ఏసీపీలు సిఐలు, ఎలక్షన్ సెల్ సీఐ,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికలు ముగిసే వరకు 'ప్రజావాణి' రద్దు..

**జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్**



**ఖమ్మం/ తల్లాడ మార్చి 17 (అక్షరంన్యూస్)**

లోక్ సభ సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున, ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమైనందునఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికలు నిర్వహణలో భాగంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికముగా రద్దు చేయడం జరిగిందని, ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కవితను విచారించిన ఈడీ

**స్పష్టత రావాల్సిన అంశాలపై ఆరా**

**ఢిల్లీ మద్యం విధాన రూపకల్పనలో ఆమె పాత్ర... ముడుపులపై ప్రశ్నలు**

**కవితతో ఆమె భర్త అనిల్, కేటీఆర్, హరీశ్ భేటీ**



న్యూఢిల్లీ, మార్చి 17: మద్యం కుంభకోణంలో నిందితురాలిగా ఉన్న కవితను ఏడు రోజుల కస్టడీకి తీసుకున్న ఈడీ.. దర్యాప్తులో భాగంగా తొలిరోజు ఆమెను సుదీర్ఘంగా విచారించింది. ఆదివారం ఉదయం పదిగంటలకు ప్రారంభమైన విచారణ సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. ఈడీ డిప్యూటీ డైరక్టర్ భానుప్రియ మీనా నేతృత్వంలో అధికారులు ఈ విచారణ జరిపారు. మద్యం కుంభకోణానికి సంభందించి స్పష్టత రావాల్సిన అంశాలపై ఆమె నుంచి సమాధానాలు రాబట్టేందుకు ప్రయత్నించారు. కేసు దర్యాప్తులో భాగంగా ఇతరులు ఇచ్చిన వాంగ్మూలాలపై కవితను వివరణ కోరినట్లు సమాచారం. అలాగే.. ముడుపులు ఎలా చేతులు మారాయన్న అంశంతో పాటు ఢిల్లీ మద్యం విధానం రూపకల్పనలో ఆమె పాత్రపై ఈడీ ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. కవిత వాంగుల్మాన్ని ఈడీ అధికారులు రికార్డు చేశారు. కాగా.. కస్టడీలో కవితను రోజూ కుటుంబసభ్యులు కలిసేందుకు కోర్టు అనుమతించడంతో ఆమె భర్త అనిల్‌కుమార్, కేటీఆర్, హరీశ్‌రావు ఆదివారం సాయంత్రం ఈడీ కార్యాలయం వద్దకు వచ్చారు. వారి వెంట ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ నేతలు వేముల ప్రశాంత్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, కవిత తరఫు న్యాయవాది మోహిత్‌రావు ఉన్నారు. అయితే అధికారులు అనిల్, కేటీఆర్, హరీశ్‌ను మాత్రమే లోనికి అనుమతించారు. వారు కవితతో గంటన్నరకు పైగా భేటీ అయ్యారు. అధికారుల దర్యాప్తు తీరు గురించి వారు కవిత వద్ద ఆరా తీసినట్లు సమాచారం. అలాగే.. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే ఆమెను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ సోమవారం పిటిషన్ వేసే అంశం కూడా చర్చకు వచ్చినట్లు తెలిసింది. కానీ, గతంలో దాఖలు చేసిన పిటిషన్ మంగళవారం సుప్రీంకోర్టులో విచారణకు రానుండడంతో అదేరోజు కోర్టు దృష్టికి తీసుకెళితే సరిపోతుందన్న అభిప్రాయానికి వారు వచ్చినట్లు సమాచారం. భేటీ ముగిసిన అనంతరం రాత్రి 8 గంటల సమయంలో వారు బయటికి వచ్చి.. మీడియాతో మాట్లాడకుండా వెళ్లిపోయారు.

## శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర కళ్యాణ మహోత్సవం ను జయప్రదం చేయండి..

### డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడెపూడి విఠల్ రావు

**ఖమ్మం/తల్లాడ మార్చి 17 (అక్షరంన్యూస్)**

ఈనెల 19 నుండి 22వ తారీకు వరకు జరుగు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర కళ్యాణ మహోత్సవ కార్యక్రమమును మరియు ఈ సందర్భంగా జరుగు జాతర కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం కొమ్మినేపల్లి పండితాపురం భక్త బృందం పిలుపునిచ్చారు. ఈనెల 19 నుండి 22 వరకు పండితాపురం గ్రామంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం, సందర్భంగా దేవాలయ అలంకరణ కార్యక్రమాలు, మరియు జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నీటి వనరులు, వాహనాల పార్కింగ్ స్థలము, వివిధ రకాల షాపులకు స్థల కేటాయింపు ను భక్త బృందం తో పాటు మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడెపూడి విఠల్ రావు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ పాత్రికేయులతో మాట్లాడుతూ కొన్ని తరాల నుండి అనాదిగా

ఈ గ్రామంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర కళ్యాణం జరుపబడుతూ ఉందని, జాతర కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతుందని,


గతంలో తాళ్ల తిరునాళ్ల గా ప్రసిద్ధి పొందిందని ఈ కార్యక్రమంలో ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం మహబూబాబాద్, నల్గొండ, వరంగల్లు జిల్లాల నుండి భారీ ఎత్తున భక్తులు పాల్గొంటారని తెలిపారు.

ఈ కార్యక్రమం లో కొండాయిగూడెం మత్స్య శాఖ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్



బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, చల్ల మల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, బండి ఉపేందర్, తొండల ముత్తయ్య, బండి లక్ష్మీనర్సు, జలగం శ్రీను, చల్ల వెంకన్న, సాంబశివరావు బండి నాగరాజు, బొమ్మగాని పిచ్చయ్య బద్దల శేఖర్,తదితరులు పాల్గొన్నారు

## జగన్మోహిని అవతారంలో నృసింహుడు



యాదగిరిగుట్ట, మార్చి 17: బ్రహ్మోత్సవాల్లో భాగంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనృసింహుడు ఆదివారం జగన్మోహిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు స్వామివారిని పట్టుపీతాంబరాలు, వజ్రాలు, ముత్యాలను పొదిగిన దివ్యాభరణాలు, వివిధ రకాల పుష్పాలతో జగన్మోహిని అవతారంలో అలంకరించారు. అనంతరం మంగళవాయిద్యాలు, గోవింద నామస్మరణతో ఆలయ తిరువీధుల్లో ఊరేగించారు. ప్రధానాలయ తూర్పు రాజగోపురం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా, బ్రహ్మోత్సవాల కోసం ఏపీలోని తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) తరపున ఆదివారం యాదాద్రి నృసింహుడికి కల్యాణ పట్టువస్త్రాలను(మేల్చాట్) సమర్పించారు. కాగా, ఆదివారం సెలవు, బ్రహ్మోత్సవాల నేపథ్యంలో యాదాద్రిలో భక్తజన సందడి నెలకొంది. స్వామివారి ధర్మ దర్శనానికి 3గంటల సమయం, ప్రత్యేక దర్శనానికి గంట సమయం పట్టింది. ఆదివారం 30వేలకు పైగా భక్తులు యాదాద్రిని సందర్శించినట్లు, ఆలయ ఖజానాకు రూ.42.59 లక్షల ఆదాయం సమకూరినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దుద్దిళ్ల శ్రీను బాబు.



**రామగిరి మండలం/పెద్దపల్లి/మార్చి 17/అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సెంటనరికాలనీలోని సింగరేణి ఫంక్షన్ హాల్లో నవాబు పేట గ్రామ శాఖ అధ్యక్షుడు అయిందాల కొమురయ్య కుమార్తే వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన దుద్దిల్ల శ్రీను బాబు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా బూట్ల సూర్యప్రకాష్, అమ్మరాజు పర్శరామ్





**బెజ్జంకి/సిద్దిపేట,మార్చి17(అక్షరం న్యూస్):-**

మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బెజగం సురేష్, కోమిరే సంతోష్ సమక్షంలో పాత్రికేయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బూట్ల సూర్యప్రకాష్,ఉపాధ్యక్షులుగా కనగండ్ల సుధాకర్, కందుకూరి నగేష్ ప్రధాన కార్యదర్శిగా అమ్మరాజు పరుశరాములు,సహాయ కార్యదర్శులు బోనగిరి శేషు కుమార్, ఇరుకుల్ల శ్రీనివాస్, కేడిక రాజశేఖర్, కొమ్ము రాజమల్లు, కోశాధికారి దొరగండ్ల ఆరేటి, గౌరవ సలహాదారులు చీపురుశెట్టి మోహన్ రెడ్డి, కొప్పురపు రాజిరెడ్డి, బెజుగం సురేష్, కొమరె సంతోష్, మండలోజు భాస్కర్,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి పాత్రికేయునికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు.

## ఎన్నికల కోడ్.. పోలీసుల తనిఖీలు



**హైదరాబాద్, మార్చి 17 (అక్షరంన్యూస్):**

పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ట్రై పోలీస్ కమిషనరేట్ పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. పోలీస్‌స్టేషన్లు, ట్రై పోలీస్ కమిషనరేట్ల సరిహద్దులలో పికెట్లు ఏర్పాటు చేస్తున్నారు. శనివారం మధ్యాహ్నం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనే విషయం తెలిసిన ప్రజలు కూడా చాలా మంది జాగ్రత్తలు తీసుకున్నారు.గతేడాది అక్టోబర్‌లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయిన వెంటనే పోలీసులు తనిఖీలు నిర్వహించడంతో భారీ ఎత్తున నగదు, నగలు బయటపడ్డాయి. ఎన్నికల కోడ్ నిబంధనల మేరకు రూ.50 వేల కంటే ఎక్కువగా డబ్బు రవాణా చేస్తే తప్పని సరిగా ఆ నగదుకు సంబంధించిన రసీదు ఉండాలి. గత అనుభవాలను దృష్టి ఉంచుకొని చాలా మంది జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా.. ఎన్నికల సంఘం ఆదేశాలతో పోలీసు సిబ్బందికి బందోబస్తు అంశాలను ఉన్నతాధికారులు ఇప్పటికే వివరించారు. అన్ని విభాగాలతో సమన్వయ సమావేశాలు నిర్వహించి ఎన్నికలకు సిద్ధమయ్యారు.మూడు నెలల కిందటే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన పోలీసులు, పార్లమెంట్ ఎన్నికలను కూడా అదే విధంగా నిర్వహించేందుకు తగిన బందోస్తును ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల వేల ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు డబ్బు, మద్యం ఇతర సామగ్రి పంచే అవకాశం ఉంటుంది. అదే విధంగా అక్రమ రవాణా కూడా ఉంటుంది. వీటిని అడ్డుకోవడమే లక్ష్యంగా తనిఖీలు కొనసాగుతున్నాయని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

**బెజ్జంకి/సిద్దిపేట,మార్చి17(అక్షరం న్యూస్):**

మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు బీజేవైఎమ్ మండల అధ్యక్షులు తూముల రమేష్ యాదవ్ తండ్రి జ్ఞాపకార్థం ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్లు, స్కేల్స్, షారపెనర్స్, రబ్బర్స్ మొదలగు పరీక్షలకు సంబందించిన సామగ్రి విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బామాండ్ల బాబు, కోమిరే నరేష్, పోలింగ్ బూతు అధ్యక్షులు జంపెల్లి శ్రీకాంత్, కళ్యేపెల్లి శ్రీశేత్,గ్రామ యువకులు కోమిరే సురేష్,బీజేపీ నాయకులు తడ్కపెల్లి శ్రీపాల్,తూముల శ్రావణ్ కుమారు, దోరగొండ్ల అక్షయ్ కుమారు,విశ్వనాథం రవీంద్ర చారీ, భూనద్రి లక్ష్మణ్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## వాహనాలను తనిఖీ చేసిన ఏఎస్ఐ రత్నాకర్

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 17(అక్షరం న్యూస్)**

పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుంపుల చెక్ పోస్ట్ దగ్గర ఆదివారం వాహనాలను తనిఖీ చేసిన పొత్కపల్లిపోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రత్నాకర్ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఏఎస్ఐ రత్నాకర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లా సరిహద్దు అయిన గుంపుల గ్రామంలో చెక్పోస్ట్ ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందని ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మద్యం గానీ డబ్బులు గానీ బంగారం గానీ వాహనాల తీసుకొచ్చినట్టయితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసి ప్రతి దాన్ని సీసీ కెమెరాలతో మానిటరింగ్ చేస్తున్నామని ప్రతి అంశాన్ని రికార్డ్ చేయడం జరుగుతుందని అన్నారు



## ప్రాణాలు కాపాడే ప్రాణదాతలు కావాలన్నారు..

ఎస్ఐ విజయ భాస్కర్



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి17/అక్షరం న్యూస్:-మండల పరిధిలో యూత్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం. జోగులాంబా గద్వాల్ జిల్లా అయిజ అంబేద్కర్ భవన గ్రౌండ్ నందు యూత్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా అయిజ ఎస్ఐ విజయ భాస్కర్ హాజరయ్యారు. ఎస్ఐ విజయభాస్కర్ మాట్లాడుతూ రక్తదానం మహా దానమని ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని,ఆరోగ్యంగా ఉన్న ప్రతి వ్యక్తి 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయసుగల వ్యక్తులు రక్తదానం చేయవచ్చుని,అలా రక్తదానం చేసిన వ్యక్తి సరియైన పోషకాహారం తీసుకుంటే 3 నెలలలోపు రికవరీ అవుతారని,రక్తం కూడా శుద్ధి చేయబడుతుందని అన్నారు. భవిష్యత్ లో యూత్ ఫౌండేషన్ వారు ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలు కాపాడే ప్రాణదాతలు కావాలని అన్నారు. ఈకార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు తాహెర్,యూత్ సభ్యులు, మధు,ప్రవీణ్,మహేష్,చంటి,అక్షయ్, డా! వెనిమా తేజ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/మార్చ్ 17(అక్షర న్యూస్) గంభీరావుపేట మండలం మల్లారెడ్డి పేట గ్రామంలో గడ్డి మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది వివరాల్లోకెళ్తే గ్రామానికి చెందిన కండెల మల్లవ్వ భర్త దేవయ్య మల్లారెడ్డి పేట నివాసి వ్యవసాయం కూలి పని చేసుకుంటూ జీవిస్తారు ఇద్దరు కుమారులు చిన్న కొడుకైన రణధీర్ ఎంబీఏ చదువుతున్నాడు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితుల గురించి తరచు ఆలోచిస్తూ ఉండేవాడు అని సిద్దిపేట శివారులో ఉన్న ప్లాటు రోడ్డు విస్తరణలో భాగంగా మొత్తం రోడ్డు విస్తరణలో పోతుందని ఆర్థిక ఇబ్బందులు గుర్తు చేసుకుంటూ మనోవేదనకు గురై జీవితం మీద విరక్తి చెంది శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో నేను ఇంట్లో పని చేసుకుంటూ ఉండగా నా భర్త మా బిల్డింగ్ పైకి ఎక్కి ఏదో గడ్డి మందు త్రాగి కిందికి వచ్చి బాత్రూం వద్ద పడిపోగా వెంటనే నేను దగ్గరికి వెళ్లి చూడగా విషం తాగిన అని చెప్పడంతో చికిత్స నిమిత్తం నేను నా భర్తను తీసుకు వెల్లగా అశ్విని హాస్పిటల్ లో చికిత్స అక్కడ చికిత్స పొందుతున్న సమయంలో తేదీ ఈరోజు ఉదయం నా భర్త చనిపోయినాడు నా భర్త మరణం పై ఎలాంటి అనుమానం లేదు నా భర్త వికలాంగుడు అయినందున నా పిల్లల భవిష్యత్తు గురించి కొనుగోలు చేసిన ప్లాటు రోడ్డు విస్తరణలో భాగంగా పోతుందని భేంగ తో జీవితం మీద విరక్తి చెంది తనకు తాను విషం తాగి చికిత్స పొందుతూ మరణించాడని మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు


## పద్మ నగర్ లో ఘనంగా పోచమ్మ బోనాలు





రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చి 17 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణం పద్మనగర్ 25వ వార్డు లో ప్రజలు అత్యంత ఘనంగా పోచమ్మ బోనాల పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు ఎత్తుకొని భారీ ఊరేగింపు నిర్వహించి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించుకున్నారు. తమ కుటుంబ సభ్యులతో పిల్లాపాపలతో, డప్పు చప్పుళ్లతో, పోతరాజు విన్యాసాలతో, యువకుల నృత్యాలుతో, చిన్నారుల కోలహాటల మధ్య అందరూ చల్లగా ఉండాలని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పద్మ నగర్ పోచమ్మ దేవాలయం ఎంతో ప్రాచుర్యాన్ని పొందినదిగా పెద్దలు చెబుతున్నారు. ఈనెల 11, 12, 13 వ తేదీన పోచమ్మ తల్లి, మైసమ్మ తల్లి విగ్రహ పున ప్రతిష్టాపన కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటి ఇంటికి బోనాలు తీసుకొని అమ్మవారి కి సమర్పించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వారు వారి బంధువులను ఆహ్వానం పలికి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు.

## తెలంగాణ రాష్ట్ర డైరీ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సన్మానించిన మైలారం ప్రదీప్ కుమార్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 17/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర నూతంగా డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గా ఎన్నికైన బొర్రా జ్ఞానేశ్వర్ ను నార్సింగి మున్సిపల్ కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి అభిలాష్, డి శివ, బి నరేంద్ర, ఎం సుధాకర్, ఎన్ మహేందర్, బి రాము, ఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ ఫర్ యూ గ్రూప్‌కు రాజీనామా చేసిన అందె లక్ష్మణ్‌రావు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 17/ అక్షరం న్యూస్ : వీ ఆర్ ఫర్ యూ గ్రూప్‌లో విలువను కోల్పోయి ఉండడం ఇష్టం లేదని అందె లక్ష్మణ్‌రావు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన రాజీనామాను సమర్పించినట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీఆర్ ఫర్ యూ గ్రూపులో ఇటీవల జరిగిన సంఘటనలు తీవ్ర మనస్థాపానికి గురి చేశాయని వెల్లడించారు. తనపై నిరాధార ఆరోపణలు చేయడం తగదన్నారు. అనవసర అభాండాలను మోయడం ఇష్టం లేదన్నారు. తన శేష జీవితంలోనూ ఇలాగే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతానన్నారు. ప్రజా సేవలో మమేకమై అవసరాన్నీ బట్టి సహాయ సహకారాలను అందిస్తూ, ప్రజా సౌకర్యార్థం వీలైనన్ని మంచి పనులు చేస్తూ, మనస్సుకు నచ్చే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రశాంతముగా ప్రజా సేవయే లక్షముగా శేష జీవితం గడపడానికి నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలిచిన బ్యాగరి విష్ణు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 17/ అక్షరం న్యూస్ : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని బ్యాగరి విష్ణు అన్నారు. వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన డప్పు రవి, కుమారుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో చొరవ చూపి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సహకారంతో సీఎం స్పెషల్ రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా బ్యాగరి విష్ణు మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలను తమకు తెలియజేయాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బక్కని సాయి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలి : కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 17/ అక్షరం న్యూస్ : అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజల ందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పల్లె చెరువులో నిర్వహించిన గంగపుత్ర సంఘం, మత్స్యశాఖ పరిశ్రమ సహకార సంఘం అధ్వర్యంలో సామూహిక బోనాల జాతరను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంట శంకర్, ఉపాధ్యక్షులు జీ.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, యూత్ అద్యక్షులు పాండు యాదవ్, శంకర్ రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వారాహి డిజిటల్ ల్యాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



కరీంనగర్, తిమ్మాపూర్ మర్చి 17 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి డిజిటల్ ల్యాబ్ ను ఆదివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆయన సతీమణి డాక్టర్ అనురాధ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ల్యాబ్ నిర్వాహకులను ఉద్దేశించి ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ...... ఉన్నత విద్యను అభ్యసించి కూడా ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి పొందుతూ మరో నలంగురికి ఉపాధి కల్పించాలనే ఆలోచన ఎంతో అభినందనీయమని, కరీంనగర్ వంటి నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండే డిజిటల్ ఫోటో ల్యాబ్స్ ను నుస్తులాపూర్ లాంటి గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం కూడా పట్టణాలకు దూరంగా ఉన్న ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఇలా నిరుద్యోగ యువతను ఆదరించి, ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా ల్యాబ్ నిర్వాహకులు బామండ్ల భరత్,బామండ్ల ప్రకాష్, గాజుల అనీల్,అజయ్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కొత్త తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొత్త రాజిరెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు తాజోద్దీన్, నాయకులు బుదారపు శ్రీనివాస్, కొండాల్ రావు, చిరంజీవి, మాచర్ల అంజయ్య, వరాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ పై తిరుగుతూ.. ఇళ్లకు వెళ్లి ఓదారుస్తూ..

- కొనసాగిన కాంగ్రెస్ జిల్లా నాయకులు
- పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన..





ఖమ్మం/ తల్లాడ మార్చి 17 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్: ద్విచక్ర వాహనం పై తిరుగుతూ..ఎం.వీ. పాలెం గ్రామంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం పర్యటించారు. అందరినీ పలకరిస్తూ.. యోగ క్షేమాలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఇటీవల మృతిచెందిన వారి ఇళ్లకు వెళ్లి..కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం కాచిరాజు గూడెం, కస్నా తండా, తనగంపాడు, గూడూరు పాడు.. గ్రామాల్లో పర్యటించారు.

## కన్నేటి వెంకన్నకు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పరామర్శ..

- కాచిరాజు గూడెంలో మసీదు సందర్శన
- రెడ్డి పల్లి లో నూతన జంటకు ఆశీర్వాదం..





ఖమ్మం/ తల్లాడ మార్చి 17( అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్: ఇటీవల అస్వస్థతకు గురైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కన్నేటి వెంకన్న ను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి మంగళవారం మంగళ గూడెం గ్రామంలోనీ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఏమీ కాదని ధైర్యం చెప్పారు. అక్కడే పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి..యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అంతకు ముందు కాచిరాజుగూడెం లో నూతన మసీదును సందర్శించారు. అక్కడి ముస్లిం లతో మాట్లాడారు. ఉపవాస దీక్ష విజయవంతం గా పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఆ తర్వాత రెడ్డి పల్లి లో తిప్పిరెడ్డి రామకృష్ణా రెడ్డి కుమారుడు అన్వేష్ రెడ్డి రిసెప్షన్ కు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఆ తర్వత పలు శుభకార్యాలకు హాజరై..దీవించారు.

## ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ల సేవలు ఎంతో విలువైనవి

**ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ల అధ్యక్ష, కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ "ఆది"**

**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చి 17 (అక్షరం న్యూస్):**



సిరిసిల్ల పట్టణంలోని ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ల భవన్ లో ఇటీవల నూతనంగా ఎన్నికైన సిరిసిల్ల పట్టణ ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ల కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్ష, కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్రెడ్డి తో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ల ప్రధమ చికిత్స సేవలు ఎంతో విలువైనదని పుట్టిన పాప నుండి ముసలి తనము వరకు సేవలు చేసేది ఆర్ఎంపి పిఎంపి డాక్టర్ లేనని కొనియాడారు. ముఖ్యంగా గ్రామాలలో పేదవారికి రాత్రనక పగలనకా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రథమ చికిత్స చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ల సమస్యలు పట్టించుకోలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినందున మీ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, బీసీ సెల్ అధ్యక్షులు ఆకునూరు బాలరాజు, వైద్య శివప్రసాద్, యేల్ల లక్ష్మీనారాయణ, గుండ్లేపెల్లి రామానుజం, గోలి వెంకటరమణ, బొప్ప దేవయ్య, ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే విజయరమణారావు



ఓదెల/ పెద్దపల్లి మార్చి 17 (అక్షరం న్యూస్) ఆదివారం ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ కుమార్ కనిష్ట పుత్రిక చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి స్వాతి వివాహం చిరంజీవి సర్వేష్ తో వేద బ్రాహ్మణోత్తములచే ఒకటైన సందర్భంగా వారి వివాహానికి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

# చెక్ పోస్టు వద్ద పటిష్టనిగా చేయలు చేపట్టి విస్తృత తనిఖీలు నిర్వహించాలి..

- నగదు, మద్యం రవాణాను నియంత్రించాలి..
- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్





ఖమ్మం /తల్లాడ మార్చి 17 (అక్షరంన్యూస్)

చెక్‌పోస్ట్‌ల వద్ద పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తణిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. కలెక్టర్, ఆదివారం పోలీసు కమీషనర్ సునీల్ దత్ తో కలిసి ఇల్లందు రోడ్, ఎన్ఎస్పి కెనాల్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. నగదు, మద్యం రవాణా నియంత్రించాలన్నారు. సిసి కెమెరా ల ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్‌ను నిర్వహించాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ కి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఖమ్మం అర్బన్ తహశీల్దారు సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలి..

- లోకసభ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలి...
- జిల్లా కలెక్టర్ విపి గౌతమ్
- ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకోవచ్చు.
- ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ..
- ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటినీ,
- ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ..
- మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్..
- ప్రతిరోజూ నగదు తరలింపు,
- బ్యాంక్ డిపాజిట్ వివరాలు,
- డబ్బు రవాణాచేసే ఏజెంట్ వివరాలు అందజేస్తే ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతారు
- 85 సంవత్సరాల పైబడిన వారు, దివ్యా%శీ%గులకు ఫారం-12డి ద్వారా హెూం ఓటింగ్ (ఇంటి దగ్గరే ఓటు వేయడం) సౌకర్యం
- ఓటరు లిస్ట్ లో పేరు సరి చూసుకోవాలన్నా, ఓటరు జాబితాలో పేరు లేనివారు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకోవచ్చు
- మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే వ్యాఖ్యలు చేయడం నిషేధం, ఓటర్లను
- ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్ట ప్రకారం చర్యలు
- రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదు
- ఫిర్యాదులకు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా,
- సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చు.



ఖమ్మం /తల్లాడ మార్చి 17 (అక్షరంన్యూస్)

భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ లోకసభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమవంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ కోరారు. ఆదివారం జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి జిల్లాలో సాధారణ లోకసభ ఎన్నికల నిర్వహణపై పాత్రికేయులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భారత ఎన్నికల కమిషన్ లోకసభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఓటరు జాబితా ప్రకారం 15 మార్చి నాటికి 16 లక్షల 23 వేల 814 మంది ఓటర్లు, 886 మంది సర్వీస్ ఓటర్లు, 222 ఎన్ఆర్ఐ ఓటర్లు ఉన్నారని ఆయన అన్నారు. ఇందులో 10318 మంది 85 సంవత్సరాల వయస్సుకు పైబడిన వారు, 30389 మంది దివ్యా%శీ%గులు ఉన్నట్లు ఆయన తెలిపారు. వీరిలో కావాల్సిన వారికి ఫారం-12డి ద్వారా హెూం ఓటింగ్ సౌకర్యం కల్పిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 1083 లోకేషన్లలో, 1896 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. బఫర్, రిజర్వ్ బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన శనివారం నాటి నుండే జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం సువిధ యాప్ ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి., సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎం.సీ.ఎం.సీ. కమిటీ, వ్యయ పర్యవేక్షణ, తదితర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. నూతన జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదులు స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హెూర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ స్థలాల్లో 48 గంటల వ్యవధిలో, అనుమతిలేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తిస్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని, ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు సమాచారం అందించామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల వరకు దరఖాస్తు చేసిన వారందరికీ ఎపిక్ కార్డులు అందజేశామని, 35837 ఎపిక్ కార్డులు పంపిణీకి పోస్టల్ శాఖకు అందజేసినట్లు, 41013 ఎపిక్ కార్డులు ముద్రణకు వెండర్ దగ్గర ఉన్నట్లు ఆయన తెలిపారు.

సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ మాట్లాడుతూ... భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాలుగో విడతలో పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 27 ఎంసిసి టీములు, 141 సెక్టార్ అధికారులను నియమించినట్లు తెలిపారు. జిల్లాలో 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 గంటలపాటు గట్టి నిఘా ఉంచామని తెలిపారు. 50 వేల పైబడి నగదుకు ఆధారాలు వెంట వుండాలన్నారు. పెట్రోల్ బంక్, జ్యూవెల్లరి, షాపింగ్ మాల్ నుండి ప్రతిరోజూ నగదు తరలింపు, బ్యాంక్ డిపాజిట్ వివరాలు, డబ్బు రవాణాచేసే ఏజెంట్ వివరాలు అందజేస్తే, ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదుతో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని పోలీస్ కమిషనర్ తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ట్రైనీ ఐపీఎస్ మౌనిక, జెడ్పి సిఇఓ వినోద్, డిపిఅర్ఓ ఎం.ఏ. గౌస్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, బిజెపి పార్టీ ప్రతినిధి గంటేల విద్యాసాగర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు స్వర్ణ సుబ్బారావు, పసుమర్తి శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ ప్రతినిధి ప్రకాష్, టిడిపి పార్టీ ప్రతినిధి రాజేశ్వరి, పాత్రికేయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్నీ కలిగిస్తాయి






- చాలెంజర్స్ కప్ క్రికెట్ పోటీలలో పాల్గొన్న
- సిపిఐ జిల్లా కార్యదర్శి : ఎస్.కే.సాబీర్ పాషా

భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ మార్చి.17/ అక్షరం న్యూస్: ఉమ్మడి ఖమ్మం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ ఏరియా ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ నందు చాలెంజర్స్ కప్ 2024 క్రికెట్ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కే. సాబీర్ పాషా పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దౌరుఢ్య నికి దోహద పడతాయని, మనిషిలోని ఒత్తిడి తగ్గించడానికి దోహదపడతాయని, విద్యతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, మనిషి వ్యక్తిత్వ వికాసాన్ని పెంచే క్రీడల పట్ల మాసహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని, యువత పెడదారి పట్టకుండా సన్మార్గంలో నడిపించే వారి ఆలోచన విధానం మార్చడానికి క్రీడలు దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం. డి.రజాక్ ఈ సిపిఐ మండల కార్యదర్శి తోటరాజు ఏఐటిసి సెంట్రల్ కార్యదర్శి వీరస్వామి, 5 షాఫ్ట్ సెక్రటరీ ఉమయన్, క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ చేకూరి వెంకట్, రాకేష్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా ఒసేయ్ అరుంధతి నిర్మాణం




హైదరాబాద్,మార్చి17( (అక్షరంన్యూస్)

వెన్నెల కిషోర్, కమల్ కామరాజు, మోనికా చౌహాన్ ప్రధాన పాత్రల్లో రూపొందుతోన్న చిత్రం 'ఒసేయ్ అరుంధతి' విక్రాంత్ కుమార్ దర్శకత్వంలో గూడూరు ప్రణయ్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు. ఈ విషయం తెలుపుతూ ఓ పోస్టర్ కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత గూడూరు ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ.. కమల్ కామరాజు, వెన్నెల కిషోర్, మోనికలతో ఫ్యామిలీ కామెడీ థ్రిల్లర్గా 'ఒసేయ్ అరుంధతి' సినిమాను నిర్మిస్తుండటం ఆనందంగా ఉంది. సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్ను ప్రకటిస్తామని తెలిపారు. చిత్ర దర్శకుడు విక్రాంత్ కుమార్ మాట్లాడుతూ.. హైదరాబాద్లోని మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఇల్లాలు అరుంధతి.. తన పిల్లాడితో పాటు ఇంటి బాధ్యతలను చూసుకుంటూ ఉంటుంది. ఓసారి సత్యనారాయణ స్వామి వ్రతం చేయాలని అనుకుంటుంది. అయితే అనుకోకుండా అరుంధతికి ఓ సమస్య వస్తుంది. ఆ సమస్య నుంచి తనని తాను కాపాడుకుంటూ ఇంటి పరువును ఎలా కాపాడుకుంటుందనేదే 'ఒసేయ్ అరుంధతి' సినిమా. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్తో పాటు కామెడీ ప్రధానంగా సాగే చిత్రమిది. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం. నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.

## రష్మికి 4.9 మిలియన్ ఫాలోవర్లు



హైదరాబాద్,మార్చి16((అక్షరంన్యూస్)

వారం వారం టీవీ ఛానల్లో 'జబర్దస్త్' షోతో ఎందరినో అభిమానులను సంపాదిస్తున్న రష్మి గౌతమ్ సామాజిక మాధ్యమాల్లో కూడా చాలా చురుకుగా ఉంటుంది. ఒక పక్క యాంకరింగ్ చేస్తూనే, మరో పక్క సినిమాల్లోనూ నటిస్తూ ఉంటుంది రష్మి. తన సామాజిక మాధ్యమంలో ఎప్పటికప్పుడు తన తాజా ఫోటోలను పెడుతూ కనువిందు చేస్తూ ఉంటుంది. ఆమెకి స్టైల్ గా ఎలా ఉండాలో బాగా తెలుసనీ, అలాగే ఎటువంటి అవుట్ ఫిట్స్ వేసుకుంటే ఆమె బాగుంటుందో ఆమె అభిమానులు ఆమె ఫోటోలపై వ్యాఖ్యానాలు కూడా పెడుతూ వుంటారు. ఇన్స్టాగ్రామ్ లో రష్మికి 4.9 మిలియన్ ఫాలోవర్లు వున్నారంటే ఆమె ఎంత పాపులర్ సెలబ్రెటీనో అర్థం చేసుకోవచ్చు. తన సామాజిక మాధ్యమం ద్వారా పెంపుడు జంతువులకు సపోర్టివ్ గా ఎక్కువగా మాట్లాడుతూ వాటిగురించి ఎంతో తపన పడుతూ ఉంటుంది రష్మి. అలాగే సామాజిక మాధ్యమాల్లో తన గురించి ఎవరైనా ఏమైనా మాట్లాడినా కూడా వెంటనే వాళ్ళకి తగు రీతిలో సమాధానం ఇస్తూ ఉంటుంది. సమాజంలో జరుగుతున్న కొన్ని సంఘటనలు, సమస్యలపై కూడా సామాజిక మాధ్యమంలో తనదైన రీతిలో గళం విప్పుతుంది.. రష్మి గౌతమ్ ఇప్పుడు కాదు సుమారు రెండు దశాబ్దాల క్రితమే సినిమాల్లోకి ఆరంగేట్రం చేసింది. ఉదయ్ కిరణ్ కథానాయకుడిగా నటించిన 'హోలీ' (2002) అనే సినిమా ద్వారా సినిమా ఎంట్రీ ఇచ్చింది. ఆ తరువాత వరసగా చాలా సినిమాలు చేసినా 2015లో వచ్చిన 'గుంటూరు టాకీస్' రష్మికి చాలా మంచి పేరు తీసుకొచ్చింది. సినిమాలోనే కాకుండా టీవీ లో కూడా చాలా షోస్ కి యాంకరింగ్ చేసి ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంది రష్మి. ఇప్పుడు 'జబర్దస్త్' షోకి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోంది, అలాగే 'ఢీ' అనే షో కి కూడా వ్యాఖ్యాతగా చేస్తూ ఎంతోమంది అభిమానుల ప్రేమలను గెలుచుకుంటోంది రష్మి.

# కల్కితో తెలుగులోకి దీపిక ఎంట్రీ





హైదరాబాద్,మార్చి17( (అక్షరంన్యూస్)

టాలీవుడ్లోకి ఎంట్రీ ఇస్తోన్న బాలీవుడ్ భామల్లో దీపికా పదుకొణె ఒకరు. ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న 'కల్కి 2898 ఏడీ'లో ఆమె హీరోయిన్గా ఎంపికైన సంగతి తెలిసిందే. వాస్తవానికి దీపికా కొన్నాళ్ల క్రితమే ఇక్కడి వారిని అలరించాల్సి ఉంది. కానీ, వీలుపడలేదు. ఆ ఎ÷-లాష్బ్యాక్ ఏంటంటే.. 'ప్రేమించుకుందాం రా', 'బావగారూ బాగున్నారా', 'టక్కరి దొంగ', 'శంకర్దాదా ఎంబీబీఎస్' తదితర చిత్రాలతో మెప్పించిన దర్శకుడు జయంత్ సి. పరాన్జీ. రణ్దీప్, మృదుల జంటగా ఆయన 'లవ్ 4 ఎవర్' చిత్రాన్ని రూపొందించారు. అందులోని ప్రత్యేక గీతంలో దీపికా నటించారు. కారణం తెలియదుగానీ ఆ సినిమా విడుదల కాలేదు. తెలుగు ప్రేక్షకులకు 'హాయ్' చెప్పే అవకాశాన్ని అప్పుడు మిస్సైన ఆమె ఇప్పుడు సిద్ధంగా ఉన్నారు. 'కల్కి 2898ఏడీ' చిత్రం మే 9న విడుదల కానుంది. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో భారీ బడ్జెట్తో దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాను కూడా ఈ ప్రాజెక్టులో భాగమైనట్లు రాజేంద్ర ప్రసాద్ ఓ ఈవెంట్లో తెలిపారు. మహాభారతంతో మొదలై క్రీస్తుశకం 2898లో పూర్తయ్యే కథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు ప్రకటించి సినీ ప్రియుల్లో అంచనాలు రెట్టింపు చేశారు డైరెక్టర్. కన్నడ చిత్రం 'ఐశ్వర్య'తో తెరంగేట్రం చేసిన దీపికా 'ఓం శాంతి ఓం'తో బాలీవుడ్లో అడుగుపెట్టారు. 'కాక్టెయిల్', 'రేస్ 2', 'చెన్నై ఎక్స్ప్రెస్', 'బాజీరావ్ మస్తానీ', 'పఠాన్' వంటి చిత్రాల్లో వైవిధ్య పాత్రలు పోషించి మెప్పించారు. 'బిల్లూ', 'దమ్ మారో దమ్', 'బాంబే టాకీస్', 'రాబ్తా', 'సర్కస్' సినిమాల్లోని స్పెషల్ సాంగ్స్లో నటించి అలరించారు. 'కల్కి'తోపాటు 'సింగం అగైన్'తో బిజీగా ఉన్నారామె. సింగం ఫ్రాంఛైజీలో తెరకెక్కుతున్న మూడో సినిమా ఇది. అజయ్ దేవ్గణ్ హీరో. వ్యక్తిగతంగా దీపికా అభిమానులకు కొన్ని రోజుల క్రితం శుభవార్త చెప్పారు. తాను తల్లికాబోతున్నట్లు సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు.

# విడుదలకు సిద్ధం అవుతున్న ఫ్యామిలీస్టార్

హైదరాబాద్,మార్చి17((అక్షరంన్యూస్)

రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్గా నటిస్తుంది. ఈ సినిమా ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్తో పాటు టీజర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మేకర్స్ సాలిడ్ అప్డేట్ ఇచ్చారు. ఈ మూవీ షూటింగ్ పూర్తయినట్లు విజయ్ దేవరకొండ తాజాగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. దీనితో పాటు ఒక షార్ట్ వీడియో కూడా పంచుకున్నాడు. ఇక ఈ సినిమాలో కుటుంబ బాగోగులు చూసుకునే ఫ్యామిలీ మ్యాన్గా, బయట రౌడీల బెండు తీసే పవర్ఫుల్ మ్యాన్గా విజయ్ దేవకొండ ఇందులో కనిపించనున్నారు. కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్టైనర్గా ప్రేక్షకులను అలరించనున్న ఈ చిత్రానికి గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నాడు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్వీసీ బ్యానర్లో వస్తున్న 54వ చిత్రమిది.




## పవన్ ఓజి కొత్త పోస్టర్ విడుదల

**హైదరాబాద్,మార్చి17(** (అక్షరంన్యూస్)

టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. జపాన్ బ్యాక్డ్రాప్లో గ్యాంగ్స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ప్రస్తుతం ఎన్నికల సందర్భంగా మూవీ షూటింగ్ కొన్ని రోజులు వాయిదా పడింది. అయితే ఈ సినిమా నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా అభిమానులను అలరించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ నుంచి సంగీత దర్శకుడు తమన్ కొత్త పోస్టర్ను పంచుకున్నాడు. ఇక ఈ పోస్టర్లో కత్తి పట్టుకుని ప్రత్యర్థులను తెగనరుకుతున్నట్లు పవన్ కనిపిస్తున్నాడు. ఇందులో పవన్ లుక్ చాలా పవర్ ఫుల్గా ఉంది. ఇక యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పవన్కు జోడీగా ప్రియాంక అరుళ్ మోహన్ నటిస్తుంది. అర్జున్ దాస్, శ్రియా రెడ్డిలు కీలకపాత్రలు పోషిస్తున్నారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా కనిపించ నున్నాడు. మరోవైపు, పవన్.. క్రిష్ దర్శకత్వంలో 'హరిహర వీరమల్లు', హరీశ్ శంకర్ దర్శకత్వంలో 'ఉస్తాద్ భగత్సింగ్' చిత్రాల్లో నటిస్తున్నారు.



# కేట్ అదృశ్యం..

**డిసెంబర్ నుంచి ప్రిన్సెస్‌ను చూడలేదు, మాట్లాడలేదంటున్న సీనియర్ సిబ్బంది..!**



హైదరాబాద్,మార్చి17 (అక్షరంన్యూస్)
బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ (Princess of Wales) కేట్ మిడిల్టన్ (Kate Middleton) గత కొన్ని రోజులుగా బాహ్య ప్రపంచానికి కనిపించడం లేదు. దీంతో ఆమె గురించి గత కొన్ని రోజులుగా వరుస కథనాలు వస్తున్న విషయం తెలిసిందే.

బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ (Princess of Wales) కేట్ మిడిల్టన్ (%ఖ్భవ వీఅఎ్శ్రీవ్శీఅ%) గత కొన్ని రోజులుగా బాహ్య ప్రపంచానికి కనిపించడం లేదు. దీంతో ఆమె గురించి గత కొన్ని రోజులుగా వరుస కథనాలు వస్తున్న విషయం తెలిసిందే. అనారోగ్యం వల్ల కేట్ పొత్తికడుపు శస్త్రచికిత్స (%ఖుఎశీఎఱఅఖ్రీ ంబతీస్త్రవతీఎ%) చేయించుకున్నారని, ప్రస్తుతం ఇంట్లో కోలుకుంటున్నారంటూ ప్రిన్స్ అండ్ ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కార్యాలయం వెల్లడించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆమె బయట ఎక్కడా కనిపించలేదు. అధికారిక కార్యక్రమాల్లో కూడా యువరాజు విలియం ఒక్కరే పాల్గొంటూ వస్తున్నారు. దీంతో కేట్ ఆరోగ్యంపై పలు వదంతులు మొదలయ్యాయి. శస్త్రచికిత్స అనంతరం కేట్ కోమాలోకి వెళ్లిపోయారంటూ ప్రచారం జరుగుతోంది. ఈ ఊహాగానాల మధ్య రాజ కుటుంబం సీనియర్ సిబ్బంది చెబుతున్న మాటలు పలు అనుమానాలకు తావిస్తున్నాయి. డిసెంబర్ నుంచి ఇప్పటి వరకూ ప్రిన్సెస్ కేట్‌ను ఆమె వద్ద పనిచేస్తున్న సీనియర్ సిబ్బంది చూడలేదని, మాట్లాడలేదని యూకే మీడియా తెలిపింది. ప్రిన్సెస్ ఆరోగ్యం గురించి కెన్సింగ్టన్ ప్యాలెస్ ప్రకటించే వరకూ తమకు తెలియదని సిబ్బంది చెప్పినట్లు పేర్కొంది. శస్త్ర చికిత్స గురించి, ఆ తర్వాత కోలుకునే ప్రక్రియ గురించి ఎలాంటి విషయాలు తమకు తెలియవని కేట్ సీనియర్ సిబ్బంది చెప్పినట్లు యూకే మీడియాలో కథనాలు వస్తున్నాయి. కొంత మంది సిబ్బందికి మాత్రమే అక్కడ ఏం జరుగుతోందన్న విషయాలపై అవగాహ ఉందని, అయితే వారు మాత్రం పెదవి విప్పట్లేదని సదరు కథనాలు పేర్కొన్నాయి. దీంతో కేట్ అంశం ప్రస్తుతం తీవ్ర గందరగోళానికి దారితీస్తున్నట్లు యూకే మీడియా వెల్లడించింది.

## మోదీని టెర్రరిస్ట్ అన్న బాబు ఇప్పుడు.. : అంబటి రాంబాబు ఫైర్



హైదరాబాద్,మార్చి17(అక్షరంన్యూస్)
టీడీపీ–జనసేన–బీజేపీ కూటమిపై రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు తనదైన శైలిలో వ్యాఖ్యలు చేశారు.గతంలో ప్రధాని మోదీని చంద్రబాబు టెరర్రిస్ట్ అని అన్నారు. ఇప్పుడు వెళ్లి మళ్లీ ఆయనే మోదీ కాళ్లు పట్టుకున్నాడు' అని ఎక్స్ (మాజీ ట్విట్టర్) వేదికగా పోస్ట్ చేశారు. అందితే జుట్టు.. అందకపోతే కాళ్లు ఇది టీడీపీ అధినేత చంద్రబాబు నైజం అర్థమైందా ? అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలకు మే 13న ఎన్నికలు జరుగనున్న సంగతి తెలిసిందే. సీఎం వైఎస్ జగన్ సారధ్యంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుండగా, టీడీపీ–జనసేన–బీజేపీ కూటమిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నది. వైఎస్ జగన్ సోదరి వైఎస్ షర్మిల సారథ్యంలో ఏపీలో కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తున్నది.

## నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

- హైదరాబాద్‌లో 361 పరీక్షా కేంద్రాలు
- హాజరుకానున్న 76,575 మంది విద్యార్థులు
- 5 నిమిషాల గ్రేస్ పీరియడ్..



హైదరాబాద్,మార్చి17(అక్షరంన్యూస్)
పది పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. హైదరాబాద్ జిల్లాలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలో 361 పరీక్షా కేంద్రాలు ఉన్నాయి. 76,575 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. 15 ఫ్లయింగ్ స్కాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభమై 12:30 గంటల వరకు కొనసాగుతుందన్నారు.

ఉదయం 8:30 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ప్రణాళికలు చేసుకోవాలని అధికారులు సూచించారు. 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ అందుబాటులో ఉంటుందన్నారు. హాల్ టికెట్లను %ష్ఠఠ.ఎంవ్.వశ్రీఖఅస్త్రుఅఖ.స్త్రశీజ.అఅ%లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. ప్రతీ పరీక్షా కేంద్రంలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. కాగా, పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు కలెక్టర్ అనుదీప్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

## 2 రాష్ట్రాల్లో రెండు రోజుల ముందే కౌంటింగ్

**అరుణాచల్, సిక్కింలపై ఈసీ నిర్ణయం**




న్యూఢిల్లీ, మార్చి 17: అక్షరంన్యూస్)
ఎన్నికల ఓట్ల లెక్కింపు తేదీపై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. లోక్‌సభ ఎన్నికలతో పాటే అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు జరగనున్న ఎన్నికల కౌంటింగ్‌ను జూన్ 4వ తేదీనే నిర్వహించనున్నట్లు ఈసీ శనివారం ప్రకటించింది. అయితే, ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీల గడువు జూన్ 2వ తేదీకే ముగియనుంది. ఈ నేపథ్యంలో ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌ను జూన్ 2వ తేదీనే జరపనున్నట్టు ఈసీ ఆదివారం ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ మాత్రం ముందుగా ప్రకటించినట్టుగానే దేశమంతా జూన్ 4వ తేదీనే జరగనున్నట్టు తెలిపింది.

# వంద రోజుల కాంగ్రెస్ పాలనపై 100 ప్రశ్నలు...

**ట్విట్టర్‌లో నిలదీసిన బీఆర్ఎస్**




హైదరాబాద్,మార్చి17( (అక్షరంన్యూస్)
BRS Party నాలుగు కోట్ల ప్రజలను నమ్మించి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని తెలంగాణ సమాజం భగ్గుమంటున్నది. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే.. తెలంగాణను అంధకారంలోకి నెట్టేస్తారా? అని ప్రశ్నిస్తు న్నారు. వంద రోజుల పాలనలో పచ్చని తెలంగాణను కరువుకు కేరాఫ్‌గా మార్చింది మీరు కాదా? అని నిలదీస్తున్నారు. ఈ మేరకు తెలంగాణ సమాజం తరఫున బీఆర్ఎస్ పార్టీ.. 100 రోజుల పాలనపై 100 ప్రశ్నలను సంధించింది.

1. రూ. 2 లక్షల రుణమాఫీ ఏమైంది ? 2. రైతుభరోసా కింద రూ.15 వేలు ఇంకెప్పుడు ?3. రైతుబంధును సీరియల్ లాగా ఎంతకాలం సాగదీస్తారు ?

4. వరి పంటకు ఇస్తామన్న రూ.500 బోనస్ ఏమైంది ?5. ప్రతి మహిళకు రూ.2500 హామీ మరిచిపోయారా ?6. మూడు నెలలైనా పెన్షన్లను రూ.4000 కు ఎందుకు పెంచలేదు ?7. ఒకటో తేదీన జీతాలన్నారు. అందరికీ ఎందుకు అందడం లేదు ?8. 200 యూనిట్లు దాటితే మొత్తం కరెంట్ బిల్లు ఎందుకు కట్టాలి ?9. గృహజ్యోతికి ఏటా 8 వేల కోట్లు అవసరమైతే బడ్జెట్లో 2400 కోట్లే ఎందుకు పెట్టారు ?10. దళితబంధు పథకాన్ని అర్ధాంతరంగా ఎందుకు నిలిపివేశారు ?11. అంబేద్కర్ అభయహస్తం పథకం అడ్రస్ లేకుండా ఎందుకు చేశారు ?12. ఒకే ఒక్క రోజు ప్రజాభవన్‌కు వెళ్లి.. ఆ తరువాత ఎందుకు ముఖం చాటేశారు ?13. చిన్న లోపాన్ని భూతద్దంలో చూపెట్టి మేడిగడ్డ బ్యారేజీపై ఎందుకు కుట్ర చేశారు ?14. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును ఎందుకు పక్కన పెట్టేశారు ?15. భూగర్భ జలాలు అడుగంటుతున్నా చెరువులు ఎందుకు నింపడం లేదు ?

16. పంట చేతికొచ్చే సమయంలో రైతులకు సాగునీళ్లివ్వకపోవడం ఘోరం కాదా ?17. పదేళ్ల తరువాత పచ్చని పంటలు ఎండిపోవడం మీరు చేసిన పాపం కాదా?18. వేళాపాళా లేని కోతలు, కరెంట్ షాకులతో ఇంకెంతమంది రైతులను బలి తీసుకుంటారు ?19. సమైక్యరాష్ట్రంలో కొనసాగిన రైతు ఆత్మహత్యలకు మళ్లీ తెరలేపడం నేరం కాదా ?20. పంజాబ్‌ను తలదన్నిన తెలంగాణను కరువుకు కేరాఫ్‌గా ఎందుకు మార్చారు ?21. యాసంగి సాగు గణనీయంగా తగ్గినా ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి ?22. వాటర్ ట్యాంకర్లతో పంటలు కాపాడుకునే దుస్థితిని ఎందుకు కల్పించారు ?23. బోర్ల రాంరెడ్డి ఎదుర్కొన్న ఆనాటి పరిస్థితి మళ్లీ రైతులకు ఎందుకొచ్చింది ?24. పల్లెలు పట్టణాల్లో నిరంతర విద్యుత్ సరఫరాకు ఎందుకు పాతరేశారు ?25. నాణ్యత లేని కరెంట్ వల్ల కాలిపోతున్న మోటర్లకు బాధ్యులెవరు ?26. మళ్లీ యూరియా కోసం క్యూలైన్ లో నిలబడే సంస్కృతి ఎందుకు తెచ్చారు ?27. సాగునీటి ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు అప్పగించారు ?28. మిషన్ భగీరథను మూలనపడేసి.. మళ్లీ ట్యాంకర్ల రాజ్యమా ?

29. ఫ్రీ బస్సు అని ఆశపెట్టి మహిళలను ఇబ్బందులకు గురిచేస్తారా ?30. ఆటో డ్రైవర్ల పొట్టగొట్టి.. ఏటా ఇస్తామన్న రూ.12 వేలు ఎగ్గొడతారా ?31. పదేళ్లు సంతోషంగా ఉన్న నేతన్నల జీవితాలను ఎందుకు ఆగం చేశారు ?32. ఆర్డర్లు ఇవ్వకుండా సాంచాల సంక్షోభాన్ని ఎందుకు సృష్టించారు ?33. ఆత్మగౌరవంతో బతుకుతున్న నేతన్నలను అవమానిస్తారా ?34. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించిన జర్నలిస్టుపై దాడి చేస్తారా ?35. బీఆర్ఎస్ హయాంలో వచ్చిన పెట్టుబడులను మీ ఖాతాలో వేసుకుంటారా ?36. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ కంపెనీ చెన్నైకి తరలిపోతున్నా గుడ్లప్పగించి చూస్తారా ?37. కేన్స్ సెమీ కాన్ సంస్థను గుజరాత్ రాష్ట్రానికి ధారాదత్తం చేస్తారా ?38. ప్రపంచం మెచ్చిన టీఎస్ ఐపాస్‌ను కాదని.. కొత్త పాలసీ పాటపాడతారా ?

39. గురుకుల నియామకాల్లో వెయ్యి బ్యాక్ లాగ్ పోస్టులు మిగలడం మీ వైఫల్యంకాదా ?40. పచ్చని వికారాబాద్ అడవులపై రాడార్ చిచ్చు పెడతారా ?41. నల్లమల అడవుల్లో యురేనియం తవ్వకాలకు తెరతీస్తారా ?42. శంషాబాద్ మెట్రోను ముందుచూపు లేకుండా ఎలా రద్దుచేస్తారు ?43. దేశానికే తలమానికం లాంటి ఫార్మా సిటీని ముక్కలు చేస్తారా ?

44. కల్యాణలక్ష్మి పథకంతో ఇస్తామన్న తులం బంగారం ఏమైంది ?45. %ఖీతీవవ ూ=ూ% పై మాటతప్పి ప్రజల నుంచి రూ.20 వేల కోట్లు దోచుకుంటారా ?46. రక్షణ భూముల అప్పగింతలో బీఆర్ఎస్ కష్టాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకుంటారా ?

47. డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌కు పాతరేసి ఆ రూట్‌లో శాశ్వతంగా మెట్రో లేకుండా చేస్తారా ?48. గొర్రెల పథకం లబ్దిదారులు డీడీలు కట్టినా ఇంకెప్పుడు పంపిణీ చేస్తారు ?49. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీని ఇంకెప్పుడు పూర్తి చేస్తారు ?50. సాక్షాత్తు ప్రియాంకా గాంధీ హామీఇచ్చిన నిరుద్యోగ భృతి ఏమైంది ?

51. కేసిఆర్ కిట్ %--% రూ.13 వేల ఆర్థిక సాయాన్ని ఇస్తారా ? లేదా ?52. గర్భిణీలకు ఇచ్చే న్యూట్రిషన్ కిట్ పథకం ఏమైంది ?53. వెంటనే తెల్ల కార్డులను అందిస్తామన్న హామీ అమలు ఇంకెప్పుడు ?

54. విద్యార్థుల బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ కు ఎందుకు బ్రేకులు వేశారు ?55. ధరణి పోర్టల్‌ను దెబ్బతీయడం దళారుల రాజ్యం కోసమేనా ?56. ధూపదీప నైవేద్యం పథకాన్ని కొండెక్కించడం సమంజసమేనా ?57. 33 జిల్లాలను కుదించాలని కుట్ర చేయడం తిరోగమన చర్య కాదా ?

58. వ్యవసాయ విశ్వవిద్యాలయం భూములపై కన్నేయడం తప్పు కాదా ?59. సొంత ప్రభుత్వంలోని దళిత ఉపముఖ్యమంత్రిని అవమానిస్తారా ?60. సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీని అర్ధాంతరంగా ఎందుకు నిలిపివేశారు ?61. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన 30 వేల ఉద్యోగాల భర్తీని మీ ఖాతాలో వేసుకుంటారా ?62. ప్రభుత్వ నియామకాల్లో మహిళలకు రిజర్వేషన్లలో నష్టపరుస్తారా ?63. ఉద్యోగాలకు ఫ్రీగా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పి.. ఫీజు వసూలు చేస్తారా ?64. ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తామన్న పెండింగ్ డీఏలు ఇంకెప్పుడు ఇస్తారు ?65. మూడు నెలలుగా పీహెచ్‌సీల్లో పనిచేస్తున్న వైద్యసిబ్బందికి జీతాలు ఇవ్వరా ?66. 38 మందికి పైగా ఆటోడ్రైవర్ల బలిదానాలకు బాధ్యులు మీరు కాదా ?67. 175 మంది రైతుల ఆత్మహత్యలకు కారణం మీరు కాదా ?68. సిరిసిల్లలో మళ్లీ నేతన్నల ఆత్మహత్యలకు తెరతీసింది మీరు కాదా ?69. గురుకులాల్లో విద్యార్థినుల ఆత్మహత్యలు మీకు కనిపించడం లేదా ?70. పంచాయతీ ఎన్నికలు పెట్టకుండా స్పెషల్ ఆఫీసర్‌లకు పాలన అప్పగిస్తారా ?

71. అప్పు చేయడం తప్పు అని.. మీరే వేల కోట్ల రుణాలు ఎలా తీసుకుంటారు ?72. అధికారంలోకి రాగానే మళ్లీ ఇసుక మాఫియాకు దారులు తెరిచారా ?

73. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు భవితవ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తారా ?74. సచివాలయం ముందు తెలంగాణ తల్లికి బదులు రాజీవ్ గాంధీ విగ్రహం ఎలా పెడతారు ?75. రాష్ట్ర అధికార చిహ్నం నుంచి కాకతీయ కళాతోరణాన్ని ఎందుకు తొలగిస్తారు ?76. జై తెలంగాణ అని నినదించిన పాపానికి లాఠీలతో రెచ్చిపోతారా ?

77. బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెడుతున్న బీజేపీతో చీకటి ఒప్పందాలెందుకు ?78. గుజరాత్ మోడల్‌ను మెచ్చుకుని తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తారా ?79. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖర్చులకు తెలంగాణను ఏటీఎంగా మార్చేశారా ?80. పరిపాలనను గాలికొదిలేసి.. ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతూనే ఉంటారా ?81. బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షగట్టి ఇంకెన్ని అక్రమ కేసులు పెడతారు ?82. పచ్చని తెలంగాణను కరువుకు కేరాఫ్‌గా మార్చింది మీరు కాదా ?83. రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టండని అన్నదాతలను అవమానిస్తారా ?84. కౌలు రైతులకు ఎకరానికి 15 వేల హామీని ఇంకెప్పుడు నిలబెట్టుకుంటారు ?85. వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్న మాట మరిచిపోయారా ?86. విద్యార్థులకు ఇస్తామన్న రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు అడ్రస్ ఎక్కడ ?87. రూ.3 లక్షల వరకు వడ్డీ లేని పంట రుణాల హామీని గాలికి వదిలేశారా ?88. సాగునీరు లేక లక్షల ఎకరాల్లో పంటలు ఎండినా.. నష్టపరిహారం అందించరా ?89. 18 ఏళ్లు పైబడి చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ ఎప్పుడిస్తారు ?90. యూత్ కమిషన్ ఏర్పాటు %--% రూ.10 లక్షలు వడ్డీ లేని రుణ హామీ ఏమైంది ?91. తెలంగాణ అమరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను మరిచిపోయారా ?92. ఎస్సీ విద్యార్థులకు ఇస్తామన్న విద్యా జ్యోతులు పథకం గుర్తుందా ?93. పవర్ లూమ్స్, ఇతర పరికరాలపై 90 శాతం సబ్సిడీ గ్యారెంటీ ఏమైంది ?94. దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ హామీని పూర్తిస్థాయిలో అమలు చేసేదెప్పుడు ?95. మేనిఫెస్టోలో రూ.1.70 లక్షల కోట్ల హామీలిచ్చి.. బడ్జెట్‌లో నిధులు కేటాయించరా ?96. పదేళ్లలో పెంచిన హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని వందరోజుల్లోనే దెబ్బతీస్తారా ?97. ఎన్నికలకు ముందు మీ పార్టీ ఇచ్చిన ఐదు డిక్లరేషన్లను మీరే కాలరాస్తారా ?

98. బాబుతో కలిసి తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతీసే కుతంత్రాలు చేస్తారా ?99. విభజన హామీలు నెరవేర్చని కేంద్రంపై అంత ప్రేమ ఎందుకు ?100. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే.. తెలంగాణను అంధకారంలోకి నెట్టేస్తారా ?

# ఫైనల్‌లో తేలిపోయిన ఢిల్లీ..

**మొలినెక్స్, శ్రేయాంకల ధాటికి విలవిల..**




హైదరాబాద్,మార్చి17(అక్షరంన్యూస్)
ఆర్సీబీ ఎదుట ఈజీ టార్గెట్ %బ్రూ 2024 ఖీఱఅఖ్రీ% ఎ తొలి సీజన్ రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్.. రెండో సీజన్ ఫైనల్‌లోనూ తడబడింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరుగుతున్న తుదిపోరులో మొదట బ్యాటింగ్ చేస్తున్న క్యాపిటల్స్.. ఆర్సీబీ స్పిన్నర్ల ధాటికి విలవిల్లాడింది.

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) తొలి సీజన్ రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్.. రెండో సీజన్ ఫైనల్‌లోనూ తడబడింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరుగుతున్న తుదిపోరులో మొదట బ్యాటింగ్ చేస్తున్న క్యాపిటల్స్.. ఆర్సీబీ స్పిన్నర్ల ధాటికి విలవిల్లాడింది. 18.2 ఓవర్లలో 113 పరుగులకే ఆలౌట్ అయింది. ఢిల్లీకి ఓపెనర్లు షఫాలీ వర్మ (27 బంతుల్లో 44, 2 ఫోర్లు, 3 సిక్సర్లు), మెగ్ లానింగ్ (23 బంతుల్లో 23, 3 ఫోర్లు) మెరుపు ఆరంభమిచ్చినా ఆ తర్వాత ఆర్సీబీ స్పిన్నర్ల వలలో చిక్కుకున్నారు. బెంగళూరు బౌలర్లలో శ్రేయాంక పాటిల్ (4/12), సోఫీ మొలినెక్స్ (3/20), ఆశా శోభన (2/14)లు ఢిల్లీని కుదురుకోనీయలేదు.

**శివమెత్తిన షఫాలీ..**

ఈ మ్యాచ్‌లో మొదట టాస్ గెలిచి బ్యాటింగ్‌కు వచ్చిన ఢిల్లీకి అదిరిపోయే ఆరంభం దక్కింది. మొలినెక్స్ వేసిన రెండో ఓవర్లోనే భారీ సిక్సర్ బాదిన షఫాలీ వర్మ.. రేణుకా సింగ్ ఠాకూర్ వేసిన నాలుగో ఓవర్లోనూ సిక్స్ కొట్టింది. ఈ ఓవర్‌లో లానింగ్ రెండు బౌండరీలు రాబట్టింది. పెర్రీ వేసిన ఐదో ఓవర్లో షఫాలీ 6, 4 బాదడంతో ఢిల్లీ స్కోరు 5 ఓవర్లకే 52 పరుగులకు చేరింది. ఏడు ఓవర్లు ముగిసేటప్పటికీ ఢిల్లీ స్కోరు 64–0గా ఉంది.

**ఒకే ఓవర్లో మూడు వికెట్లు..**

సాఫీగా సాగుతున్న ఢిల్లీ ఇన్నింగ్స్‌కు మొలినెక్స్ ఊహించని షాకిచ్చింది. ఒకే ఓవర్లో ఆమె మూడు కీలక వికెట్లు పడగొట్టడంతో ఢిల్లీ కోలుకోలేకపోయింది. 8వ ఓవర్లో షఫాలీ వర్మను ఔట్ చేసిన ఆమె.. ఆ తర్వాత మూడు, నాలుగు బంతుల్లో రోడ్రిగ్స్, క్యాప్సీలను బౌల్డ్ చేసింది. దీంతో ఢిల్లీ స్కోరు వేగంతో పాటు వచ్చిన బ్యాటర్లు కూడా వచ్చినట్టే పెవిలియన్‌కు క్యూ కట్టారు.

## నేటి నుండి పదవ తరగతి పరీక్షలు

-10/10 జిపిఎస్ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 17/అక్షరం న్యూస్:** గోదావరిఖని నగర పరిధిలో ప్రభుత్వ హైస్కూళ్ళలో పదవ తరగతి విద్యాభ్యాసం చేసి నేటి నుంచి జరుగుతున్న పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఈ పరీక్షల ఫలితాల ప్రాతిపదికన ప్రోత్సాహ పురస్కారం అందచేస్తున్నట్లు కార్యక్రమ నిర్వహకుడు సి ఆర్ పి ఎఫ్ జవాన్ చిక్కులపల్లి మనోహర్ తెలిపారు. జ్యోతి గాంధీ పౌండేషన్ నిర్వహణలో 1992 -2003 అనిత హై స్కూల్ పూర్వ విద్యార్థుల అధ్వర్యంలో 10/10 జిపిఏ ఉత్తీర్ణత పొందే గోదావరిఖని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నగదు పురస్కారాలు ఇవ్వనున్నామని,బాలికలకు రు.2 వేలు,బాలురకు రు.15 వందలు ప్రధానం చేయనున్నట్లు మనోహర్ చెప్పారు.పదవ తరగతి పరీక్షలు వ్రాయబోతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు.

## ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్





**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ మార్చి 17 అక్షరం న్యూస్:** నర్సంపేట పట్టణానికి చెందిన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల ఇంద్రాసేవ,పట్టణ అధ్యక్షులు ఇస్రం కుమార్,పట్టణ ఇంచార్జి కొమ్ము వినయ్ కుమార్,ఉపాధ్యక్షులు మద్దెల రాంబాబు,తోపాటు సుమారు 70 మంది యువకులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు,కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పెరిక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం

- ముఖ్యమంత్రి మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం
- మండల పెరిక సంఘం నాయకులు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 17 అక్షరం న్యూస్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పురిగిరి క్షత్రియ పెరిక సమాజం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇది ఎంతో ప్రయోజనకరమని రామగిరి మండలం పురగిరి క్షత్రియ పెరిక సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన విభాగం మాజీ అధ్యక్షులు బత్తుల రమేష్ అన్నారు. ఆదివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో మండల పెరిక సంఘం ఆధ్వర్యంలో పెరిక కార్పోరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెరిక కార్పొరేషన్ సాధన సమితి కన్వీనర్ ముత్తినేని వీరన్నల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.. పెరిక కార్పోరేషన్ సమాజంలోని బీదవారికి ఎంతో ఉపయోగపడుతుందని కార్పొరేషన్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం పొందడం దీనికి విశేషంగా కృషి చేసిన పెరిక సంఘం నాయకులకు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్, ఐటి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, పెరిక సంఘం నాయకులు సందేల కుమార్, దుండె రాజేందర్, ఉగ్గే కుమార్, రామినేని రవి,పెరం గౌతం, దోమ్మటి కిరణ్, దొంగరి రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## భక్తాంజనేయ ఆలయ నిర్మాణం కోసం నగదు విరాళం



**కరీంనగర్,సైదాపూర్,మార్చి17(అక్షరం న్యూస్):** సైదాపూర్ భక్తాంజనేయ ఆలయ నిర్మాణం కోసం నగదు విరాళం కనుకుంట్ల దామోదర్ కుమారులు విజయ్ కుమార్,ప్రసాద్ లు అందించినట్లు సైదాపూర్ తాజా మాజీ సర్పంచ్ చందా శ్రీనివాస్ తెలిపారు.ఆలయంలో నవ గ్రహాలు,గజస్తంబం నిర్మాణం కోసం భక్తంజనేయా ఆలయ నిర్మాణం కోసం నగదు విరాళం అందజేసినట్లు తాజా మాజీ సర్పంచ్ చందా శ్రీనివాస్ తెలిపారు.వారికి ఆలయ పున్నిర్మాణం కమిటీ తరుపున కృత్ఞతలు తెలిపారు.ఇక్కడ మాజీ సర్పంచ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 500 మెగావాట్ల 5 యూనిట్లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం

**జ్యోతి నగర్ మార్చి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** ఎన్టిపిసి రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ లోని 500 మెగావాట్ల 5వ యూనిట్లో ఆదివారం విద్యుత్పత్తి ప్రారంభమైంది. గత బుధవారం బాయిలర్ ట్యూబ్ లీకేజీ అంతరాయంతో యూనిట్లో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేశారు. అనంతరం యుద్ధ ప్రాతిపదికన మ రమత్తు పనులు చేపట్టారు. ఆదివారం లైటప్ చేశారు సోమవారం కల్లా ఈ యూనిట్లో విద్యుత్ ఉత్పత్తి పూర్తిస్థాయిలో వస్తుంది. ప్రస్తుతం 7 యూనిట్లో పూర్తిస్థాయి విద్యుత్పత్తి జరుగుతోంది.

# ముందస్తు ప్రణాళికతోనే ప్రశాంతంగా ఎన్నికలు





- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- రామగుండం సిపి శ్రీనివాస్ ఐపిఎస్.,

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 17/అక్షరం న్యూస్:** రాబోయే జనరల్ ఎన్నికల చట్టాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించి అవగాహన కల్పించేందుకు కమిషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులకు రామగుండము పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) ఎన్నికల శిక్షణ సమావేశం రామగుండము పోలీస్ కమిషనరేట్ లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రానున్న జనరల్ ఎన్నికలకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని దానికి అధికారులు,సిబ్బంది సిద్ధంగా ఉండాలని సిపి అన్నారు. అధికారులంతా ఎన్నికల నియమావళి కి లోబడి పనిచేయాల్సి ఉంటుందని,ఎన్నికల డ్యూటీ చేస్తున్న అధికారులు మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ లో గల అంశాల పై,ఎన్నికల బందోబస్తు,ఎన్నికల ప్రవర్తన నియమావళి, సిబ్బంది మోహరింపు,కేంద్ర బలగాలతో సమన్వయ%శీ% తదితర అన్ని అంశాలపై పోలీసు అధికారులకు స్పష్టత ఉండాలి అన్నారు.దానికి అనుగుణంగా పోలీసు అధికారులు ప్రణాళికలు రూపొందించు కోవాలని సూచించారు.

రాబోయే ఎన్నికలకు సంబంధించి పోలీస్ అధికారులకు ఎన్నికల నియమావళి పట్ల ఎటువంటి అవగాహనా రాహిత్యం లేకుండా,వారికి గల పలు సందేహాలను నివృత్తి చేసేందుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.ప్రతి ఎన్నికల్లో కొత్త సవాళ్లు ఎదురవుతాయని ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాలకు గుర్తింపు పట్ల స్పష్టత ఉండాలని, ఎన్నికల నిర్వహణలో పోలీస్ పాత్ర భద్రత దళాల మోహరింపు నామినేషన్ దాఖల నుండి ప్రచారం పోలింగ్ రోజు నిర్వహణ తదితర అంశాలపై చేపట్టే ప్రణాళికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమస్యత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద ఎలా శాంతి భద్రతను పర్యవేక్షించాలి, ఎన్నికల నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు చేపట్టవలసిన ప్రత్యేక చర్యలు, ప్రత్యేక బందోబస్తు పై సూచనలు చేశారు.

సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని గత ఎన్నికల్లో అమలు చేసిన గుడ్ ప్రాక్టీస్ ను అమలు చేయాలన్నారు.ఎన్నికల నిర్వహణ కు ముందే ఈ విధంగా అయినా ప్రణాళిక సిద్ధం చేసుకోవడం వల్ల ఎన్నికల నిర్వహణ మరింత సులభతరంగా ఉంటుందని అన్నారు.ఎన్నికలను శాంతియుతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఉత్తమ విధానాలు,పారదర్శకత పాటించాల్సిన అవసరాన్ని వివరించారు.గత ఎన్నికల సంబంధిత నేరాల చరిత్ర ఉన్నవారు, రౌడీషీటర్లు,ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే వారి జాబితా సిద్ధం చేసుకోవాలి. వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారిని సంబంధిత అధికారుల ముందు బైండోవర్ చేయాలి.ఎన్నికల సమయంలో జైలు నుండి బయటకు వచ్చిన వారి వివరాలు సేకరించాలి. ట్రబుల్ మంగర్స్ పై నిఘా ఉంచాలి వారిని పోలీస్ స్టేషన్ లకు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలి.సేన్సేసినల్ కేసులలో నిందితులు, కంమ్యునల్ ఆఫెండర్స్, గొడవలు సృష్టించే వారిని లా అండ్ ఆర్డర్ సమస్య కలింగించే వారిని గుర్తించి బైండోవర్ చేయాలన్నారు.ఎన్ బి డబ్ల్యూ ఎస్,మిగిలిన వారిని కూడా గుర్తించి బైండోవర్ చేయాలని ఆదేశించారు.తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నటువంటి ఆయుధ లైసెన్స్ కలిగిన వారి వద్ద నుండి ఆయుధాలను డిపాజిట్ చేపించాలని ఆదేశించారు.ఎన్నికల సమయంలో నగదు, మద్యం అక్రమ రవాణా, అనుమానిత వాహనాల తనిఖీ, పోలింగ్ స్టేషన్ల నిర్వహణ తదితర భద్రతా సంబంధిత అంశాలను సీపీ గారు తెలిపారు.రామగుండం కమిషనర్ పరిధిలోని ఈరోజు నుండి వారం రోజులపాటు పోలీస్ అధికారులకు తరువాత ఏఎస్ఐ హెచ్ సి, పిసి లకు ఎన్నికల సంబంధించి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో రెండు జిల్లాలకు సంబంధించిన ఏసీపీలు సిఐలు, ఎలక్షన్ సెల్ సీఐ,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రెటరీ మినిస్ట్రీ ఆఫ్ కోల్ శ్రీమతి విస్మిత తేజ్ ఐపీఎస్ సందర్శన





- చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఐ ఆర్ ఎస్ ఏరియా ఓ సి5 రీజియన్ లో పర్యటన.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 17/అక్షరం న్యూస్:** అర్ జి.1 ఏరియా బంగ్లోస్ ఏరియాకు ఆదివారం కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కోల్ శ్రీమతి విస్మిత తేజ్ ఐపీఎస్,న్యూ ఢిల్లీ, సింగరేణి (ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్) ఎన్.బలరాం ఐఆర్ఎస్ లు సందర్శించారు. ఈ సందర్భంగా అర్.జి రీజియన్ ను విస్తృతంగా పర్యటించడం జరిగింది.

తదనంతరం జిడికే ఓసి 5 ఉపరితల గని నీ సందర్శించి అక్కడ ముఖ్య అతిథుల చేతుల మీదుగా మొక్కలను నాటారు.తదనంతరం క్వారీ వ్యూ పాయింట్ నీ సందర్శించి ఉపరితల గనికి సంబందించిన మ్యాప్ ల ద్వారా క్వారి లోని అండర్ గ్రౌండ్ గ్యాలరీలలో పని స్థలలలో జరుగుతున్న పనిని తెలుసుకున్నారు.భవిష్యత్ లో చేపట్టబోతున్న ప్రణాళికల, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత రవాణాకు సంబందించి వివరాలను అధికారులను అడిగి తేలుసుకున్నారు.జీ.డి.కే 5 ఉపరితల గని క్వారి పని ప్రదేశాలకు కోల్ బెంచ్ లు, ఫైర్ ఫైటింగ్ విధానం గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత కు కంపెనీ చేపడుతున్న ప్రణాళికలు,రక్షణ పట్ల తీసుకుంటున్న జాగ్రత్త చర్యలు, కంపెనీలో చేపడుతున్న నూతన సాంకేతికత,రానున్న రోజులలో కంపెనీలో చేపడుతున్న నూతన ఆవిష్కరణలు,తదితర విషయాలను అడిషనల్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కోల్ కి వివరించారు.వారి వెంట డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా)



ఎన్.వి.కే శ్రీనివాస్ ,అర్ జి.1 జీఎం చింతల శ్రీనివాస్, అర్.జి.2 జీఎం ఎల్.వి.సూర్యనారాయణ ,ఆర్.జీ -3 జీ.ఎం ఎన్.సుధాకర రావు,ఏ.పీ. ఏ. జీ.ఎం కే.వెంకటేశ్వర్లు, ఎస్.ఓ.టు జిఎం రాం మోహన్,పి.ఓ చంద్ర శేఖర్, మేనేజర్ అనిల్ గబాలే,సేఫ్టీ అధికారి శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి ఇతర అధికారులు ఉన్నారు.

# కుటుంబ సభ్యులను పరమర్శించిన పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుషాల్

**మద్నూర్ / మార్చ్ 17(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండల కేంద్రానికి చెందిన నాగనాథ్ (అప్ప ) సార్ గత కొన్ని రోజుల క్రితం గుండె పోటుతో మరణించిన విషయం పాఠాలకు తెలిసిన విషయం. పి.ఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాపూర్ కుషాల్, మండల పిఆర్టియు సభ్యులు సునీల్ మారొతి నాగనాథ్ సార్ ఇంటికి వెళ్లి వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అల్లాపూర్ శ్రీనివాస్, సునీల్ సార్ కుటుంబ సభ్యుల యొక్క ఆరోగ్య విషయాలు తెలుసుకోవడం జరిగింది. కుటుంబ సభ్యులను మరోదైర్యంగా ఉండాలని మీ కుటుంబానికి మా పిఆర్టియు యూనియన్ ఎల్లప్పుడు అండదండగ ఉండటం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కుషాల్ వారి కుటుంబ సభ్యులకు 1,00,000 ( ఒక లక్ష ) రూపాయల ఆర్థిక సహాకారం అందించడం జరిగింది. మరణించిన ఉపాద్యాయుడు నాగనాథ్ పిఆర్టీయూ క్రియ శిలా సభ్యుడిగా ఉండి యూనియన్ బలోపేతం తో యూనియన్ ద్వారా ఉపాధ్యాయులకు సహాకారాలు అందించిన విషయాన్నీ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుషాల్ సునీల్, మారొతి, సాయిలు తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నాయుడు సత్యనారాయణకి పదవి రావడం సంతోషకరం..

**ఖమ్మం/ తల్లాడ మార్చి 17 (అక్షరంన్యూస్):** ఖమ్మంజిల్లా వైరాకు చెందిన నాయుడు సత్యనారాయణ కి హ్యాండీక్యాఫ్ట్ చైర్మన్ గా నియమించడం పట్ల తన మిత్రుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తల్లాడ ఆర్యవైశ్య సంఘం నాయకులు కేతేపల్లి భాస్కర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం తల్లాడలో భాస్కర్ రావు మాట్లాడుతూ తాను, నాయుడు సత్యనారాయణ ఇద్దరు మంచి మిత్రులమని, కాంగ్రెస్ పార్టీ కోసం సైనికుళ్ళ పనిచేశామని గుర్తు





చేశారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా 50 ఏళ్ల నుండి పార్టీలోనే ఉంటూ సేవలందించినట్లు తెలిపారు. వీటన్నిటినీ గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం నాయుడు సత్యనారాయణకి హ్యాండీక్రాఫ్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇవ్వటం సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు ఇతర మంత్రులకి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## నాగేపల్లి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 17 అక్షరం న్యూస్:** నాగేపల్లి ప్రధాన చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు అంబేద్కర్ సంఘం నాయకులు గద్దల శంకర్, కొవ్వూరి బాణేష్ లు తెలిపారు. ఆదివారం నాగేపల్లి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అనంతరం మాట్లాడుతూ... 2001లోనే అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు దివంగత అంబేద్కర్ సంఘం నాయకులు బోగే రాజారామ్ ఆధ్వర్యంలో భూమి పూజ జరిపినట్లు తెలిపారు. రోడ్డు వెడల్పు అనంతరం మార్కింగ్ ఇస్తామని ఆర్ అండ్ బీ అధికారులు తెలిపారని, 20 ఏళ్ల తర్వాత విగ్రహ ఏర్పాటుకు మోక్షం లభించనున్నట్లు తెలిపారు. అన్ని పార్టీల నాయకులు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని, ఆర్థికంగా తోడ్పాటు అందించాలని కోరారు. రోడ్డు నిర్మాణం పూర్తవగానే విగ్రహ ఏర్పాటు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. వారి వెంట దళిత సంఘం నాయకులు నాగేపల్లి తాజా మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ బడికల శ్రీనివాస్, రేణికుంట్ల కొమురయ్య, కాదాసి రమేష్, బూడిద సమ్మయ్య, రామిండ్ల దుర్గయ్య కన్నూరి కైలాస్, మాతంగి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమత సైనిక్ దల్ నేత దుర్గం నగేష్‌కు శ్రీనివాస్ గోమాస పరామర్శ



**జ్యోతి నగర్ మార్చి17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఇటీవల రైలు ప్రమాదానికి గురైన స్థానిక ఎన్టిపిసి కృష్ణ నగర్ కి చెందిన సమత సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ ను ఆదివారం నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ అధ్యక్షులు, పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి ఎంపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ఎన్టీపీసీ లోని నగేష్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా గోమాసే శ్రీనివాస్ మాట్లాడుతూ దుర్గం నగేష్ డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు చేసే సేవలు అభినందనీయం అన్నారు. కరోనా కష్టకాలంలో నగేష్ దంపతులు చేసిన సేవలు మరువలేనివని అన్నారు, అలాంటి నగేష్ కు ఈ ప్రమాదం జరుగడం బాధాకరమన్నారు. నగేష్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు అలీషా, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం స్టీరింగ్ కమిటీ చైర్మన్ బండారి కనకయ్య, నాయకులు మాసాడే లక్ష్మీనారాయణ, దుర్గం ఎల్లయ్య, సోమయ్య, కామెర లక్ష్మణ్, జాడి బానయ్య చల్లూరి వినోద్ కుమార్, ప్రమోద్, ఆసం పెల్లి తిరుపతి, సమతా సైనిక దళ్ నాయకులు చీదురు వసంత రావు, ముడిమడుగుల సురేష్, దుర్గం లింగయ్య, చీమల ఆనంద్, చంద్రగిరి శివప్రసాద్, పాగే శ్రీనివాస్, జాడి వెంకటేష్, రామటెంకి నరేష్, జిమ్మిడి శాంతి కుమార్ నేతకాని యూత్ రాష్ట్ర అధ్యక్షుడు గజ్జె కుమార్, సంతోష్ , మహేష్, గోమాస కిరణ్, తదితరులు ఉన్నారు.

## క్యాన్సర్ తో చనిపోయిన కుటుంబానికి సీతారామ సేవా సమితి గ్రూప్ సహకారం



స్థానిక అన్నపూర్ణ కాలనీలో ఉప్పులేటి మధునయ్య గత నాలుగు రోజుల క్రితం క్యాన్సర్ తో చనిపోగా అతని కుటుంబానికి ఆదివారం శ్రీ సీతారామ సేవాసమితి సహకారం అందించింది. అతని కుటుంబానికీ యాభై కిలోల బియ్యం నూనె నిత్యావసర సరుకులు అందజేశారు. ఐదు వేలు రూపాయలు విలువచేసే వి గ్రూపు సభ్యులు కార్తీక్ గారు 2000 శ్రీ సీతారామ సేవా సమితి గ్రూప్ నుంచి 3000బియ్యం సరుకులు అందించారు. గ్రూపు సభ్యులు అందరి సహాయ సహకారాలు అందించడం ద్వారా సేవా చేయగలుతున్నందుకు సభ్యులు అందరికీ పేరు పేరున. కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్ని శ్రీ సీతారామ సేవా సమితి నిర్వాహకులు గోలివాడ చంద్రకళ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోలివాడ చంద్రకళ గాండ్ల స్వరూప మేడగోనీ స్వప్న శేకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

## కనీస వేతన సలహా మండలి చైర్మన్ గా జనక్ ప్రసాద్




**జ్యోతి నగర్ మార్చ్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పోరాట యోధుడు సింగరేణి కార్మికుల ముద్దుబిడ్డ సాజక్ ద్వారా లక్షాధి కార్మికులకు ప్రయోజనం కలిగించిన జనక్ ప్రసాద్ కు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన సలహా మండలి చైర్మన్గా నియమించింది. మందమరి కి చెందిన జనక్ ప్రసాద్ 1989 నుంచి కార్మిక రంగంలో చురుకైన పాత్ర పోషించారు. సికాస విజృంభిస్తున్న రోజుల్లో సాజక్ ద్వారా కార్మికుల సమస్యలను అనేకం పరిష్కరించి వారధిగా నిలిచారు. చక్కటి వాగ్దాటి ప్రపంచ ఆర్థిక విధానాల పట్ల కార్మిక రంగం పట్ల అవగాహన కలిగిన జనక్ ప్రసాద్ కు రాష్ట్ర ప్రభుత్వం తగిన రీతిలో సముచిత స్థానం కల్పించింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం నుంచి పోటీ చేయాలని ఆయన భావించినప్పటికీ టికెట్ లభించలేదు. పార్టీ కట్టుబడి ఉండే నాయకుడిగా ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేశారు. ఇటీవల సింగరేణిలో జరిగిన గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఆరు డివిజన్లలో ఆయన యూనియన్ను గెలిపించగలిగారు. గతంలో ఐఎన్టీయూసీలో ఉండే వెంకట్రావు జనప్రసాద్ సమఉజ్జీలుగా యూనియన్ను నడిపించి 2004లో గుర్తింపు యూనియన్ గా గెలుపొందారు ఆ దశలో వెంకట్రావు ఎమ్మెల్సీగా నియమితులయ్యారు. ఆ తర్వాత పార్టీ మారిన వెంకట్రావు తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం లో చేరగా ఐ ఎన్ టి యు సి నీ జనక్ ప్రసాద్ ఒంటిచేత్తో నడిపించారు. సింగరేణి కార్మికుల వేతన ఒప్పంద బోర్డులో ఆయన శాశ్వత మెంబర్గా ఎన్నికయ్యారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆయనకు గుర్తింపు ఇచ్చి మినిమం వెయిట్ బోర్డ్ చైర్మన్ గా నియమించింది. 2004లో సైతం ఎన్టిపిసిలో ఐఎన్టీయూసీ అగ్ర నాయకుడు బాబర్ సలీం భాష కూడా మూడు సంవత్సరాల పాటు మినిమం వెరీ బోర్డ్ చైర్మన్ గా పనిచేశారు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయనను నియమించారు. జన ప్రసాదు కు మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ రావడం పట్ల బాబర్ సలీం పాషా బండారి కనకయ్య వంగ లక్ష్మీపతి గౌడ్ నరసింహారెడ్డి పూసాల తిరుపతి ఎట్టం కృష్ణ చంద్రమౌళి మంథని నరేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు


# యథేచ్ఛగా అనుమతులు.. ఇష్టారాజ్యంగా నిర్మాణాలు...




**- ఉన్న దానికంటే ఎక్కువ భూమికి అనుమతిచ్చిన కార్యదర్శి....**
**- తనను అడిగే వారే లేరంటున్నా కార్యదర్శి...**
**- విలేజ్ కేసముద్రం గ్రామపంచాయతీపై ప్రత్యేక అధికారి శ్రద్దేది....??**

**మహబూబాబాద్/మహబూబాబాద్/మార్చి 17/అక్షరం న్యూస్:** తనను అడిగే వారు లేరంటూ ఓ కార్యదర్శి నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా ఇంటి నిర్మాణాలకు అనుమతిలుస్తున్నారు. ఇదేంటయ్యా అని అవాక్కవుతున్నారా పంచాయతీ కార్యదర్శి అది అంతే అంటున్నాడు మరి.ఇది ఎక్కడో కాదండోయ్ మహబూబాబాద్ జిల్లా కేసముద్రం విలేజ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్వాకం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.కార్యదర్శి అడ్డదారుల్లో పర్మిషన్లు ఇవ్వడం స్థానికంగా విమర్శలకు తావిస్తోంది.పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి భూములకు వాస్తవంగా ఉన్న పరిధిని దాటి.. లేని విస్తీర్ణాన్ని కలుపుకొని అనుమతులు ఇవ్వడం కేసముద్రం విలేజ్ కార్యదర్శికే చెల్లింది.పంచాయితీ కార్యదర్శి గ్రామ పంచాయతి పరిధిలో ఉన్న ఓ వ్యక్తి కి సంబంధించిన 168 గజాల విస్తీర్ణం కలిగిన భూమికి గాను..ఏకంగా 336 గజాల భూమి ఉన్నట్టుగా అనుమతులిచ్చారు.నిబంధనల ప్రకారం పంచాయతీ కార్యదర్శి ఇల్లు నిర్మించుకోవడానికి అనుమతులు ఇవ్వాలంటే..ముందుగా భూమి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పత్రాలు,బ్లూప్రింట్,సంబంధిత ల్యాండ్ నక్ష,దీంతో పాటు గ్రామపంచాయతీ తీర్మానం పొందిన పిదప కార్యదర్శి వీటన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి దానిని సదరు వ్యక్తి ఆన్లైన్లో అప్లై చేసుకున్న తర్వాత అప్పుడు పంచాయతీ కార్యదర్శి అనుమతి ఇవ్వాలి.ఈ పద్ధతిని నిబంధనలను కాదని.. సెక్రటరీ చేసిన నిర్వాకం ఇప్పుడు అనేక అనుమానాలకు తావిస్తోంది.వాస్తవంగా ఉన్నటువంటి 168గజాలకి కాదని 336 గజాలకి ఈనెల 5వ తారీఖున అనుమతి ఇవ్వడం వెనుక ఉన్న మతలబేంటి అనేది ప్రధాన ప్రశ్నగా మారింది.ఇక ఇదే విషయంపై అక్షరం పత్రిక సదరు సెక్రెటరీని వివరణ కోరగా.. అంతుపొంతూ లేని సమాధానాలతో కాలం వెళ్లదీస్తున్నాడు.సహా చట్టం కింద దరఖాస్తు చేసిన.. నిర్లక్ష్యం వైఖరిని అవలంబిస్తున్నారు.వెలుగులోకి వచ్చిన ఘటన ఇది ఒక్కటి అయితే.. వెలికిరానివి అనేకమే ఉన్నాయనే సందేహాలు లెవనెత్తుతున్నాయి. ముడుపులు ముట్ట జెప్తేనే ఇలా దొంగ పర్మిషన్లు ఇచ్చారా అనే అనుమానం కూడా కలుగుతుంది.ఇలా ఇష్టానుసారంగా కార్యదర్శి వ్యవహరించి... అనుమతులిస్తుంటే ప్రత్యేక అధికారి శ్రద్ధ ఎటుపాయే అంటూ స్థానికులు విమర్శిస్తున్నారు..ఇలాంటి అధికారుల వల్ల గ్రామ పంచాయతీ నిధులకి నష్టం చేకూర్చినవారు అవుతారు.ఇక కార్యదర్శి వ్యవహార శైలిపై.. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.లేకపోతే కార్యదర్శి ఇలాగే అనుమతులిస్తే ప్రభుత్వ ఆదాయానికి గండి పడే పరిస్థితి ఉంది.ఉన్న భూమి దానికంటే ఎక్కువగా ఉన్నట్టు కార్యదర్శి అనుమతి ఇవ్వడం బాధ్యత రాహిత్యం కాదా అని గ్రామ ప్రజలు కార్యదర్శి పై మండిపడుతున్నారు.విధుల పట్ల ఇంత నిర్లక్ష్యానికి ఒడికట్టిన కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.జిల్లా స్థాయి అధికారులు తక్షణమే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఉంది.లేని భూమిని ఉన్నట్టుగా సృష్టించి అనుమతినిచ్చిన కార్యదర్శి పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా లేక చూసి చూడనట్లు వదిలేస్తారా వేచి చూడాల్సిందే మరి....





# దళిత ఎస్సి సంఘాల ఆధ్వర్యంలో జాతీయ కమిషన్ సభ్యుడు రామచందర్‌కు ఘనంగా సత్కారం



**జ్యోతి నగర్ మార్చి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎస్సీ ఎస్టీలకు కేసుల విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేసిన జైలు పాలు అవుతారని నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ అన్నారు, ఎస్సీ ఎస్టీ కమిషన్ కు దేశంలో విశేష అధికారాలు ఉన్నాయని, పోలీసు అధికారులు కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలోని అధికారులు కానీ ప్రమోషన్ పాలసీలు ఉద్యోగ నియమాకాలలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు, ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు, దళిత వర్గాలకు ఏ కష్టమొచ్చిన తనను కలవచ్చని అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, దళిత సంఘాల ఆధ్వర్యంలో, శనివారం రాత్రి హై కింగ్, హొటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు, సింగరేణి, ఎన్టిపిసి , జెన్కో, ఆర్ ఎఫ్ సి ఎల్ తదితర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు అణగారిన వర్గాలకు ఎస్సీ కమిషన్ అండగా ఉంటుందన్నారు, భారత రాజ్యాంగంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే దళితులకు మనోధైర్యం వచ్చిందన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్ కు అణగారిన వర్గాలు రుణపడి ఉండాలన్నారు, చిన్ననాటి నుండి క్రమశిక్షణతో మెలగడం వల్లనే తాను ఈ స్థాయికి వచ్చానని వడ్డేపల్లి రామచందర్, అన్నారు, దళిత వర్గాలు క్రమశిక్షణతో ఎదిగాలన్నారు, 40 సంవత్సరాలుగా అంకితభావంతో పార్టీలో పనిచేయడం మూలంగానే తనను గుర్తించి దేశంలో అత్యున్నతమైనటువంటి ఎస్సీ కమిషన్ సభ్యులుగా అవకాశం ఇచ్చారన్నారు, తన పైనున్న గురతనమైన బాధ్యతను నెరవేర్చేందుకు దళిత వర్గాల కోసం నిరంతరం శ్రమిస్తానన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, కోఆర్డినేటర్ గా వ్యవహరించిన సన్మాన కార్యక్రమంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు లంక సదయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ రాష్ట్ర కార్యదర్శులు మంతెన లింగయ్య, పాల రాజేశం , సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ గౌరవ సలహాదారులు పులిమోహన్, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కేంద్ర ప్రధాన కార్యదర్శి, అంతోటి నాగేశ్వరరావు, కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు అడక పురం చంద్రమౌళి టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ సభ్యులు వడ్డేపల్లి శంకర్ బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్,,, తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అక్కపాక తిరుపతి, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, ఇరుకుల్ల రాజనర్సయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్, శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జిల్లా కో కన్వీనర్లు ఇరుగురాల కృష్ణయ్య, దుబాసి బొందయ్య, గద్దల శశిభూషణ్, ఆకునూరి బాలంకూస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అరికెళ్ల రామలక్ష్మి,, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ నాయకులు, పంజా అశోక్,, గొర్రె నర్సింగరావు, కొంకటి వెంకటేష్, ముల్కల అశోక్, కుమార్, కొండ్ర వెంకటేష్, బూడిద సంతోష్, సురేష్, ఇంటి బిల్లి రవీందర్, ఉప్పులేటి పవన్ కుమార్, చంటి గణపతి, దోమటి శేఖర్, పుష్పాక సంతోష్, బొంకూరి పవన్ కుమార్ సాయి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిపిఐ నాయకులు కే రాజరత్నం, కవ్వంపల్లి స్వామి, గడ్డం శంకర్, మేడ చక్రపాణి, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు జూపాక వెంకట్, ప్రధాన కార్యదర్శి పెరుక మనోహర్,, ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ నందిగామ శ్రీనివాస్, ఎల్ఐసి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి,మాటూరి సురేష్, బిఎస్ఎన్ఎల్ వరంగల్ రీజినల్ అధ్యక్షులు, జే టి ఓ గాలికిషన్ ఏకు శ్రీనివాస్,, మంచిర్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, జే వెంకటేశ్వర్లు, బచ్చలి అంజన్న రేగుంట లింగయ్య కూన సత్యనారాయణ కరీంనగర్, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తడగొండ నరసింహ బాబు,, దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు చిలుక ప్రసాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహిళా విభాగం నాయకురాలు పులిపాక రీనా, విజయ నిర్మల కమల, తదితరులు పాల్గొన్నారు,

# జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్‌కి ఎన్టిపిసి యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ సన్మానం

**జ్యోతి నగర్ మార్చి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యులుగా నియమించబడిన ఎన్టిపిసి మాజీ ఉద్యోగి వడ్డేపల్లి రామచంద్ర ని ఎన్టిపిసి విఐపి గెస్ట్ హౌస్ లో ఆదివారం సిఐటియు అనుబంధ ఎన్టిపిసి యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గం శాలువాతో ఘనంగా సన్మానించారు.. ఎన్టిపిసి ఉద్యోగిగా పని చేస్తూ జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ జాతీయ సభ్యులుగా నియమించబడటం ఎన్టిపిసి ఉద్యో గులుగా సంతోషిస్తు వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు అనంతరం ఎన్టిపిసి లో సుదీర్ఘ కాల పోరాటాల అనంతరం భూ నిర్వాసితులను %ఔ%0 గ్రేడ్ ఉద్యోగులుగా పెద్ద వయసులో నియమించడం జరిగింది. వీరిలో అత్యధికులు షెడ్యూల్ కులాలు, తెగలకు చెందిన వారే కాకుండా ఉన్నత విద్యార్హతలు లేనివారు ఉన్నారు. దాని మూలంగా వారికి తక్కువ సర్వీస్ తో ఉద్యోగ విరమణ చేయడం జరుగుతుంది. దాని మూలంగా ఉద్యోగ విరమణ అనంతరం లభించే వైద్య సౌకర్యాలకు అనర్హులుగా మారుతున్నారు. పిఆర్ఎంఎస్ పథకం ప్రకారం ఉద్యోగులు 15 సంవత్సరాల సర్వీసులు ఉన్నవారికి వర్తిస్తుంది. కాబట్టి ఈ 15 సంవత్సరాలు నిబంధనను తొలగించడానికి మరియు %ఔ0/ష%1 లోని కార్మికులకు ఎనిమిదవ తరగతి అర్హత నిబంధన మూలంగా పదోన్నతి పొందలేకపోతున్నారు. కాబట్టి జాతీయ కమిషన్ హోదాలో తమరు ఈ నిబంధనల నుండి మినహాయింపు పొందే లాగా ఎన్టిపిసి యాజమాన్యంతో చర్చించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు కామ్రేడ్ ఈ భూమయ్య, ప్రధాన కార్యదర్శి ఈదునూరి రాజేశ్వర్, కార్యవర్గ సభ్యులు రాచపల్లి సంపత్, రామంచి సాంబయ్య, బి సారయ్య, జీ బిక్షపతి గారలు పాల్గొన్నారు.



# ఉర్దూఘర్, షాదిఖానా అధ్యక్షులుగా నయీమ్ ఖురేషి ఎన్నిక

- షాది ఖానా అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా అధ్యక్షుడు: నయీమ్ ఖురేషి
- కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి : ఎస్.కే.సాబీర్ పాషా



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.17/ అక్షరం న్యూస్ :** కొత్తగూడెం ఉర్దూఘర్ షాధి ఖాన యాజమాన్య, నిర్వహణ కమిటీ అధ్యక్షులుగా నయీమ్ ఖురేషి ఎన్నికయ్యారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. పాషా ఆదివారం నయీమ్ ఖురేషితో పాటు నూతన కమిటీ నాయకులు మహమూద్ అహమ్మద్, మహమ్మద్ షరీఫ్, అబ్దుల్ ముఖిద్ జావిద్ సాటే, లను పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నూతన కమిటి సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా ఉర్దూఘర్, షాది ఖానా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, పేద కుటుంబాలు శుభకార్యాలు జరుపుకునేందుకు అందుబాటులో ఉన్న షాది ఖానా అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతోందని, దీన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి పేద కుటుంబాలకు అందుబాటులో తేవాల్సిన బాధ్యత నూతన కమిటీపై ఉందన్నారు. జిల్లా కేంద్రానికి ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. నూతన అధ్యక్షులు నయీమ్ ఖురేషి మాట్లాడుతూ షాది ఖానా అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ,నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో అదే విధంగా సహా కమిటీ నాయకుల సహకారంతో షాదిఖానాలో సకల సౌకర్యాలు కల్పించి పేదలకు పూర్తిస్థాయిలో అందుబాటులో తెస్తామని స్పష్టం చేశారు. శుభకార్యాలు జరుపుకునేందుకు కులమతాలకతీతంగా పేదలకు షాది ఖానా ఉచితంగా అందిస్తామని తెలిపారు. సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం, నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయాలని కోరారు. తమకు భాధ్యతలు అప్పగించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమీద్, అబిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ఎంపీగా గెలిచి ఏ వాగ్దానాలు నెరవేర్చలేదు



**కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 17 (అక్షరం న్యూస్):** కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ప్రజాహిత యాత్రను విజయవంతంగా ముగించానని గర్వంగా చెప్పుకుంటున్నారని, ప్రజల దృష్టిలో ప్రజా వ్యతిరేక యాత్ర అని భావిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి రామకృష్ణారావు అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మీడియా ప్రతినిధుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.వి రామకృష్ణారావు మాట్లాడుతూ... కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ప్రజాహిత యాత్రను విజయవంతంగా ముగించానని గర్వంగా చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని, ప్రజాహిత యాత్ర అని ఎందుకు పెట్టుకున్నారో కాని, ప్రజలు దాన్ని మాత్రం ప్రజావ్యతిరేక యాత్రగా భావిస్తున్నారని అన్నారు.బండి సంజయ్ ఎంపీగా గెలిచినప్పటి నుండి తాను ప్రజలకు చేసిన వాగ్దానాలలో ఏ ఒక్కటి కూడా నెర వేర్చలేదని, హితం కంటే వ్యతిరేకత ఎక్కువ ఉంది కాబట్టి ప్రజలు వ్యతిరేక యాత్ర అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు.250 గ్రామాలు 750 కిలో మీటర్లు తిరిగానని గొప్పగా చెప్పుకుంటున్నారని, కానీ ఎంపిగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి ఎన్ని రూపాయల నిధులు తీసుకువచ్చావని ప్రజలు అడిగిన ప్రశ్నలకు బండి సంజయ్ వద్ద సమాధానం లేదన్నారు.బండి సంజయ్ గతంలో కూడా పాదయాత్ర చేశారు.కానీ ఇప్పుడు చేసిన యాత్రలో ఎక్కడికి వెళ్ళినా ఎండిన పంటలు, కుంటలు, నాణ్యతలేని విద్యుత్, రిపేర్ చేయని ట్రాన్స్ఫార్మర్లు, రైతులకు రైతుబంధు, రుణమాఫీ, రైతు బీమా అందని పరిస్థితి వంటి అనేక సమస్యలు ఇబ్బందులు బండి సంజయ్ గమనించారని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఇన్ని ఇబ్బందులు పడుతున్న ఏ ఒక్కనాడు కూడా సీఎంను గాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గాని విమర్శించిన దాఖలాలు లేవు. ఎంతసేపు కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం, తిట్టడమే బండి సంజయ్ పనిగా పెట్టుకున్నారని ఎద్దేవ చేశారు. ఎప్పుడైతే నరేంద్ర మోడీని రేవంత్ రెడ్డి మా బడే బాయ్ అన్నా డో, దీన్ని బట్టి కాంగ్రెస్, బిజెపి ఒకటయ్యాయని దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బండి సంజయ్ కి యాత్రలు ఏటీఎం లాంటివని, యాత్రల పేరుమీద కోట్ల రూపాయలు సంపాదించుకుని బిజెపిని ఇబ్బంది పెడుతున్నాడనే ఉద్దేశంతోనే బిజెపి అధిష్టానం బండి సంజయ్ ని అధ్యక్ష స్థానం నుండి తొలగించడం జరి గింది. పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గంలో బండి సంజయ్ కి పెద్దగా గుర్తింపు లేదని, కానీ వినోద్ కుమార్ ఎంపీగా ఉన్నప్పుడు 1000 కోట్లతో కరీంనగర్ స్మార్ట్ సిటీని తీసుకొచ్చాడని, సర్కస్ గ్రౌండ్ ని జ్యోతిరావు పూలే గ్రౌండ్, ఏడు కోట్ల రూపాయలతో సింథటిక్ వాకింగ్ ట్రాకింగ్ ఏర్పాటు, రైల్వే లైన్లు, నాలుగు లైన్ల రహదారి ఎన్నో అభివృద్ధి పనులు చేశాడని గుర్తు చేశారు. బండి సంజయ్ మాట్లాడితే నోటి నుండి వచ్చేది రాముని పేరేనని, దేవుని పేరు చెప్పుకొని రాజకీయం చేయడం, రాముని పేరును అప్రతిష్టపాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒకసారి రాముని పేరు పక్కనపెట్టి జనాల్లోకి ప్రచారానికి వెళితే తెలుస్తుందని, పోయిన సారి ఏదో సెంటిమెంట్ తో గెలిచాడు, ఈసారి ప్రజలు బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయ మని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పీటీసీ తాళ్లపెల్లి శేకర్ గౌడ్, రామంచ గోపాల్ రెడ్డి, శాతరాజు యాదగిరి, శేకర్, నెల్లి శంకర్, ఈసుకుల అంజి, సందీప్, రఘు, తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రజల జీవితాలతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఆడలాడుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీలకు బుద్ధి చెప్పి.. బీఆర్ఎస్కు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల, పొంగులేటిని కలిసిన రాయల





**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 17 / అక్షరం న్యూస్ :** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పరేషన్ చైర్మన్ గా నియమితులైన రాయల నాగేశ్వరరావు ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావును పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు . అనంతరం రాయల మంత్రులను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన ఏ పనైనా శ్రద్ధతో పని చేసి పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

# ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తే చర్యలు

- షీ టీం అధికారి వెంకటయ్య




**నాగర్ కర్నూల్ మార్చి 17(అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సార్వత్రిక అధ్యయన కేంద్రంలో అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ ఆదేశాల మేరకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించినట్లు షీ టీం అధికారి వెంకటయ్య తెలిపారు. నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ సందర్భంగా ఆదివారం తరగతులకు హాజరైన అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ విద్యార్థులకు షీ టీం పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ప్రభావం వల్ల మరియు టెక్నాలజీ పెరిగిపోవడం వల్ల అమ్మాయి లపై దాడులు పెరిగిపోతున్నాయని దినిని ధైర్యంగా ఎదుర్కోవాలని విద్యార్థులకు సూచించారు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు అమ్మాయిలను ఎవరైనా బ్లాక్ మెయిల్ చేస్తే ఎటువంటి భయాందోళనకు గురికాకుండా వెంటనే షీ టీం నెంబర్ 8712657676 కు లేదా 100 నంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారు పేరు బయటకు రాకుండానే మూడో కంటికి తెలియకుండా వారి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.అదేవిధంగా సమాజంలో ఎవరైనా మహిళలను ఆకతాయిలు వేధింపులకు గురి చేస్తున్న మరియు ప్రేమ పేరుతో వేధిస్తున్న షీ టీం కు సమాచారం అందించాలని తెలిపారు. ఆడ పిల్లలకు అండగా ప్రతిరోజు 24 గంటల పాటు షీ టీం అందుబాటులో ఉంటుందని గుర్తు చేశారు. ఎటువంటి పరిస్థితులలోనూ అమ్మాయిలను వేధిస్తున్న వారిపై పోలీసు శాఖ ఉపేక్షించేది లేదని ఆకతాయిలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## పదవీ విరమణ పొందిన కాంట్రాక్టు కార్మికుడికి సన్మానం



**జ్యోతి నగర్ మార్చ్ 17 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్. ౧:** ఎన్టిపిసి రామగుండం సి అండ్ ఐ విభాగంలో పనిచేస్తున్న సీనియర్ కాంట్రాక్ట్ కార్మికుడు, గుజ్జుల.సత్యనారాయణ పథవి విరమణ సందర్భంగా వారికి పెద్దపల్లి మల్టిపుల్ కాంట్రాక్ట్ మజ్దూర్ యూనియన్ నాయకులు ఆదివారం ఘనంగా సత్కరించారు. బుగ్గ రామస్వామి టెంపుల్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో సత్యనారాయణ ను గజమాలతో సత్కరించారు. శాలువాలు కప్పి సన్మానించారు. .
ఈ కార్యక్రమంలో ఇజ్జగిరీ.భూమయ్య,స్యంరవు, సతీష్,శ్రీనివాస్,రవీందర్ రావు,నరేష్, పొచం,సంతోష్,బష్మీయ, వెంకటేశ్వర్లు,రాములు, మరియు కార్మికులు పాల్గొన్నారు

## పలు కుటుంబాలకు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పరామర్శ

- అండగా ఉంటామని అభయం



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 17 / అక్షరం న్యూస్ :** అనారోగ్యం వివిధ కారణాలతో ఖమ్మం రూరల్ మండలంలో మృతి చెందిన వారి ఇళ్లకు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. తొలుత సత్యనారాయణపురంలో మెట్ట సుదర్శన్ రెడ్డి అనుముల రావనరసమ్మ ఇళ్లకు వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆ తర్వాత రెడ్డి పల్లి లో ఉప్పల కృష్ణ అనుముల కౌసల్యల గృహాల్లో ఓదార్చారు. ఎంవీ. పాలెం లో కాచిరాజు గూడెంలో పలు కుటుంబాలను పరామర్శించారు. రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న కనకటి నారాయణరెడ్డి ని పరామర్శించారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎవరూ అధైర్య పడవద్దని మంత్రి పొంగులేటి శ్రీను అన్న అందరికీ అండగా ఉంటారని అభయమిచ్చారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు వర్తింప చేస్తారని తెలిపారు.

## నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు షురూ...



**మెదక్, బ్యూరో, హత్నూర, మార్చ్,17( అక్షరం న్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని తెలంగాణలో 10 తరగతి పరీక్షలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది పరీక్షలు రాసే విద్యార్థులకు తగు సూచనలు తెలిపిన తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి నర్సాపూర్ అధ్యక్షులు మీనంపల్లి శ్రీశైలం మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని జీవితంలో ఉన్నత చదువులకు తొలిమెట్టు అయిన పదో తరగతి పరీక్షల కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత స్థాయి సౌకర్యాలు ఏర్పాటు చేసింది విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి ప్రతి ఒక్కరూ గొప్ప ఫలితాలు సాధించాలని కోరుకుంటూ తెలంగాణ విద్యార్థిని విద్యార్థులకూ అందరికీ ఆల్ ది బెస్ట్ అని శుభాకాంక్షలు తెలిపిన ప్రజా హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత



**వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్/ మార్చి17 అక్షరం న్యూస్:** నర్సంపేట మండలంలోని ఆకుల తండా గ్రామం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,దారావత్ రవి- పద్మలి దంపతుల కుమార్తె విష్ణు ప్రియ- సంతోష్ల వివాహా వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహా రాములు గ్రామ కమిటీ అధ్యక్షుడు కూకట్ల రవి ప్రధాన కార్యదర్శి ధరావత్ విజయ్ మాజీ ఉపసర్పంచ్ ధరావతులక్ష్మి బోయిని సమ్మలు ఉప్పునూతలవీరాచారి దొంగల కుమారస్వామి కన్నెబోయిన రాజు బుసాని స్వామి గోజ్యా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ ల వద్ద అప్రమత్తంగా ఉండండి..

- తనిఖీ కేంద్రాన్ని పరిశీలించిన డిఎస్పి తిరుపతిరావు



**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 17/అక్షరం న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా డబ్బు మద్యం ఇతర ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా సామాగ్రి తరలింపు జరగకుండా పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు సూచించారు.కేసముద్రం మండలం కోరుకొండ పల్లి క్రాస్ రోడ్ వద్ద ఇంటర్ డిస్టిక్ పోలీస్ చెక్ పోస్ట్ ను ఆదివారం డిఎస్పి తిరుపతిరావు, మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య సందర్శించారు.చెక్పోస్ట్ వద్ద విధుల్లో ఉండే పోలీసు అధికారులు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.అలాగే క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. ఇనుగుర్తి జిల్లా పరిషత్ పాఠశాల పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వంశీధర్ ఉన్నారు...

## రజక సంఘము.నూతన కార్యవర్గం ఎన్నిక



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-17(అక్షరం న్యూస్):** ముస్తాబాద్ రజక సంఘము -1 మాదేలేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ లను, నూతన కార్యవర్గంను రజక సంఘం సభ్యులు కలిసి ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు రజక సంఘము అధ్యక్షులు గా మిడిదొడ్డి యాదగిరి ,ఆలయ కమిటీ చైర్మన్ గా మిడిదొడ్డి దేవందర్ లను ఎన్నుకున్నారు. సంఘం,కమిటీ సభ్యులు గా దీటి దేవయ్య,మిడి దొడ్డి సత్యం మిడి దొడ్డి పర్శరాములు,బాల్ నర్సు,దీటి వెంకటేశ్,మిడి దొడ్డి రవి,బొ[్రోళ్ల నర్సింలు,నర్సయ్య, బాలయ్య,బాబు తదితరులు పాల్గొన్నారు సందర్భంగా రజక సంఘం, ఆలయ చేర్మేన్ లు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం, సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.ఎన్నిక కు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

## ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

**- ఆరోగ్యమే మహాభాగ్యం డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ /మార్చి.17/ అక్షరం న్యూస్:** ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధి అల్లూరి సెంటర్ లోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఆరోగ్య అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వావ్ హెల్త్ సేవలను కొత్వాల ప్రారంభించారు . కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ మనం తినే ఆహారం వలన శరీరంలో కొవ్వు అధికంగా పెరిగి అనేక రకాల ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాంటి వాటికీ వావ్ హెల్త్ యాప్ ద్వారా చేకేప్ లు నిర్వహిస్తూ ఆరోగ్య సేవలను అందించే కార్యక్రమానికి నిర్వాహకులు శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బాడిశ శంకర్ రావు, బాడిశ ప్రవీణ్ కుమార్, షేక్ హుస్సేన్, బంగారం వర్తక సంఘం అధ్యక్షులు పసుమర్తి రాము, వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, అడ్వకేట్ మల్లెల ఉషారాణి, కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, కోండం వెంకన్న, పులి సత్యనారాయణ, శాంతి వర్ధన్, గండు భరత్, కాపర్తి వెంకటాచారి, కేశబోయిన కోటేశ్వరరావు, గల్లా శోభన్ బాబు, ఉపాధి హామీ రంగా, బుడగం రవి తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వానకు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్ రెడ్డి**



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-17(అక్షరం న్యూస్):** అకాల వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు.ముస్తాబాద్ మండలం లో పలు గ్రామాల్లో శనివారం రోజున కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల తో.కలిసి అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని చీకోడు, చిప్పలపల్లి నామాపూర్ ,గోపాలపల్లి గ్రామాల్లో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి వడగండ్ల వనాలకు కొంతమేర పంటలు దెబ్బతిన్నవి వాటిని పరిశీలించి వారికి న్యాయం చేస్తామని భరోసా కల్పించారుబిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి ఎంపిటిసి గుండేల్లి శ్రీనివాస్ గౌడ్ మండల ఉపాధ్యక్షులు తాడేపు కొమురయ్య నామాపూర్ చిప్పలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే భాను రెడ్డి , బాపురెడ్డి సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి కరుణాకర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్ ,సత్యం గౌడ్, దశరథ%శీ%, డాక్టర్ శ్రీను చంద్రం రాజయ్య చందు యాదవ్,శ్రీను, కుమార్,నవీన్, వంశీ,దీపక్,కళ్యాణ్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాజెక్టు 800 మెగావాట్ల 2వ యూనిట్ లో అంతరాయం



**జ్యోతి నగర్ మార్చ్ 17 పెద్దపల్లి:** ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్ట్ 800 మెగావాట్ల రెండవ యూనిట్ సాంకేతిక లోపాలతో ట్రిప్ కావడంతో యూనిట్ నుండి 800మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. ఆదివారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో 2 వ యూనిట్ చెందిన ట్యూబ్ లో సాంకేతిక లోపాలు ఎదురు కావడంతో ఉత్పత్తి నిలిచిపోయింది. తెలంగాణ ప్రాజెక్ట్ 2వ యూనిట్ ను ఈ నెల 4వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదిలాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా అక్కడి నుండి జాతికి అంకితం చేశారు. అప్పటినుండి 12 రోజుల పాటు ఏకదాటిగా ఉత్పత్తి జరిపిన యూనిట్ లో సాంకేతిక లోపాలు రావడంతో ఉత్పత్తి నిలిచిపోయింది. దీంతో తెలంగాణ రాష్ట్రానికి 800 మెగావాట్ల విద్యుత్ సరఫరా ఆగిపోయింది, రెండవ విద్యుత్ యూనిట్ ను తిరిగి ఉత్పత్తి దశలోకి తీసుకురావడం కోసం అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టింది.

మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాదుకు ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ ఘన సన్మానం

జ్యోతి నగర్ మార్చి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన సలహా మండలి చైర్మన్ గా నియమితులైన జనక్ ప్రసాద్ కు ఎన్ టి పి సి లో గుర్తింపు యూనియన్ ఐ ఎన్ టి యు సి ఆదివారం రాత్రి బాబర్ సలీం పాషా నివాసంలో ఘనంగా సత్కరించారు. పూలమాలలు వేసి శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా బాబర్ సలీం పాషా మాట్లాడుతూ నిజమైన కార్మిక నాయకుడికి మంచి గుర్తింపు లభించిందని అన్నారు. సుదీర్ఘ కాలం పాటు ఐఎన్టిసి లో పనిచేస్తున్న జనక్ ప్రసాద్ కార్మిక రంగంలో విశేషంగా కృషి చేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి ప్రధాన కార్యదర్శి బండారి కనుకయ్య కందుల స్వామి ఆరేపల్లి రాజేశ్వర్ పెనుగొండ శ్రీనివాస్ సింగరేణి కార్మిక నాయకులు నరసింహారెడ్డి ధర్మపురి వడ్డేపల్లి దాస్ ఈ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# భూసేకరణ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలి

**-ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 17 అక్షరం న్యూస్:** సింగరేణి సంస్థ చేస్తున్న భూ సేకరణ నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ అన్నారు... ఆదివారం రాజాపూర్ గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సింగరేణి సంస్థ రాజాపూర్ (బుధవారం పేట) గ్రామానికి సంబంధించిన 88.20 ఎకరాల భూమి ని సేకరించడం కోసమై నోటిఫికేషన్ జారీచేసింది. ఇప్పటికే చాలా ఏళ్ళ నుండి రాజాపూర్ గ్రామ రైతులు సింగరేణి సంస్థ తో పోరాటం చేస్తున్నారు. గతంలో 708 ఎకరాల భూమి ని సేకరిస్తున్నామని నోటిఫికేషన్ జారీచేసింది . రైతులు న్యాయం కోసం కోర్టు ను ఆశ్రయించారు.కోర్టు తీర్పు రైతులకు అనుకూలంగా వచ్చి అవార్డు రద్దు అయింది. రైతులు కాస్త ఊపిరి పీల్చుకుంటున్న ఈ తరుణంలో సింగరేణి మరోసారి 88.20 ఎకరాల భూమి ని సేకరిస్తున్నట్లు నోటిఫికేషన్ మరోమారు జారీచేసింది. దీంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఓవైపు సింగరేణి పనుల వల్ల వచ్చే దుమ్ము ధూళితో పాటు బ్లాస్టింగ్ వల్ల తమ గ్రామం లోని ప్రజలు తీవ్ర అనారోగ్యానికి లోనవుతున్నారన్నారు.ఈ భూసేకరణ మూలానా రాజాపూర్ గ్రామానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదముందన్నారు.ఒకవేళ సింగరేణి సంస్థ తప్పనిసరి పరిస్థితుల్లో భూసేకరణ అనివార్యమైతే మా భూములతో పాటు మా గ్రామం లోని ఇళ్ళని సైతం పూర్తి స్థాయిలో సేకరించి తమకు న్యాయం చేయాలని రైతులు, గ్రామస్థులు డిమాండ్ చేసారు.తమకు సింగరేణి సంస్థ విషయంలో న్యాయం చేసి తమను ఆదుకోవాలని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గని కలిసి వెడుకొనునట్లు తెలియచేసారు .ఈ కార్యక్రమం లో పుల్లెల కొమురయ్య,పుల్లెల సతీష్,కాశేటి తిరుపత్,ఏలువాక సంపత్,కలవేన శ్రీకాంత్,మాటేటి రవి,నూనేటి లింగయ్య,కన్నూరి వెంకటి, పుల్లెల రాయమల్లు,నరహరి సంతోష్,చోటామియా,గ్రామ రైతులు, గ్రామ పెద్ద మనుషులు మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదరించి ఆశీర్వదించండి...





**- ఇక్కడే పుట్టిన ఇక్కడే పనిచేసిన పేదవాళ్ళ సమస్యలు అన్నీ తెలుసు**

**-ఢిల్లీ నుండి గల్లీ దాకా అబద్ధాలతో ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ....**

**- కార్యకర్తలే నాయకులకు బలం**

**- బిఆర్ఎస్ మాజీ మంత్రి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**

**-ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. అంటున్న ముఖ్యమంత్రి, హామీ గాని ఆరు గ్యారంటీ ల ప్రచారం కోసం పేపర్ ప్రకటనల కోసం డబ్బులు ఎక్కడివి**

**- పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 17 అక్షరం న్యూస్:** సీఎం కేసీఆర్ సారథ్యంలోని బిఆర్ఎస్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని కెసిఆర్ ఇచ్చిన మరొక అవకాశాన్ని కార్యకర్తలు మనసుపెట్టి పని చేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ మాజీ మంత్రి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఆదివారం రానున్న లోక్ సభ ఎన్నికల్లో నేపథ్యంలో మంథని నియోజకవర్గం పరిధిలోని రామగిరి, కమాన్పూర్ మండలాల ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేసిన పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ , పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్.. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులను నిరాశ, నిస్పృహకు గురిచేసాయి.. కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందే ప్రసక్తి లేదు బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ ఇలాంటి ఎన్నో ఒడిదులుకలను ఎదుర్కొని తెలంగాణ తెచ్చిన పార్టీ...ఎన్నికల ఫలితాలు ప్రజలను నిర్వహించినవి మనం వాటిని స్వాగతించాలి..తెలంగాణలో కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రపంచంలోనే ఇక్కడ లేవని, ఇక్కడ పెట్టిన పథకాలనే దేశంలో బిజెపి ప్రభుత్వం కాపీ కొడుతుందని అన్నారు. అబద్ధాలు చెప్పి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ మాట నమ్మొద్దు అని వంద రోజుల్లో అమలు చేస్తున్న హామీలు ఒక్కటి అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. నేను ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే పని చేశా ప్రతి పేద వాడి సమస్యలు నాకు తెలుసు ఆదరించి ఇంకొక అవకాశం ఇవ్వాలని కోరారు..తెలంగాణ రాకముందు 60 సంవత్సరాలు పాలించిన పాలకుల పాలనలో ప్రజల ఇబ్బందులు పడ్డారు అందరికీ తెలుసు.. సాగునీళ్లు ఉచిత కరెంటు ఆనాటి ముఖ్యమంత్రులు తలుచుకుంటే ఇవ్వలేరా కానీ ఎందుకు ఇవ్వలేదు..కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఎందుకు సాధ్యమైంది ప్రజలు ఆలోచించాలని అన్నారు.గోదావరి నీళ్లు సముద్రంలో కలుస్తున్న చూస్తూ ఉన్నారు తప్ప.. వాటిని ఒడిసిపట్టి వ్యవసాయానికి సాగు నీళ్లు ఇచ్చి సస్యశ్యామలం చేయాలని ఆనాటి కాంగ్రెస్ పార్టీ నాయకులకు సోయీ ఎందుకు లేదు.. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి, నీళ్ళు రైతులకు ఇచ్చింది అందించింది నిజం కాదా అన్నారు. 30 సంవత్సరాల ఇలాంటి మచ్చలేని ప్రజానాయకంగా ప్రజల మధ్య ఉన్న నాయకున్ని... సాధారణమైన మనిషిగా జీవితం ప్రారంభించి, ఈ స్థాయికి వచ్చాను.. నా కుటుంబమే సింగరేణి కుటుంబం..అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కావచ్చు.... కాని గెలిచేది మాత్రం పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలే...

ఈ ఎలక్షన్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరూ తామే అభ్యర్థి గా పనిచేయాలి..50 వేల కోట్లకు అధిపతులు, టూరిస్ట్ నాయకులు, ఎలాంటి వారు ఎన్నికలు రాగానే కనిపిస్తారు... ఎలాంటి వాళ్లు వచ్చాక హడావిడిగా చేరికలు ప్రారంభం అవుతాయి. వాళ్ళు గెలిస్తే హైదరాబాద్ లో ఉంటు వారి వ్యాపారాలు చూసుకుంటారు.. వాళ్లు అక్కడి నుంచి వచ్చారు. ఈ మట్టికి ఏమైన సంబంధం ఉందా. వలస పక్షుళ్ళ వస్తారు పోతారు..ప్రజా నాయకుడు కావాలా.... పైసల నాయకుడు కావాలా.. ప్రజలు ఆలోచించి ఓటు వేసేలా కార్యకర్తలు తెలియజేయాలని ఇంకే కార్యకర్తలకు తెలియజేశారు..

- జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ..

కాంగ్రెస్ పార్టీ మోసాల పునాదుల పైన పరిపాలనలోకి వచ్చిన పార్టీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రభుత్వం లోకి రావడానికి 420 హామీలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కాడు కొన్ని చానాల్లను కొనుక్కొని, ఈ ఆరు అమలు గాని హామీలను ప్రచారం చేశారు..ఎన్నికల కోసమే బిసి కుల గణన అని తెర తీశాడు..

ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. అంటున్న ముఖ్యమంత్రి, హామీ గాని ఆరు గ్యారంటీ ల ప్రచారం కోసం పేపర్ ప్రకటనల కోసం డబ్బులు ఎక్కడ నుండి వస్తున్నాయో ముఖ్యమంత్రి ప్రజలకు చెప్పాలి...

కెసిఆర్ గారి పై కోపం తో లక్షల ఎకరాల పంటలను ఎండబెట్టారు..ఢిల్లీ నుండి గల్లీ దాకా అబద్ధాలతో ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ....

మంత్రులు ఇసుక లారీలు పుట్ట మధు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారం చేశారు.. కానీ ఇప్పుడు బాజాప్తగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోతో ఇసుక లారీలు నడుస్తున్నాయి..

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాధరవైన శారద కుమార్, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శంకేశి రవీందర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూజా సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ కొండవేనా ఓదెలు యాదవ్, నాయకులు కాపుర బోయిన భాస్కర్,బుద్దె ఉదయ్, కొండవేనా ప్రభాకర్ యాదవ్,గద్దల శంకర్,బుర్ర శంకర్, నాగెలి సాంబయ్య, రోడ్డ శ్రీనివాస్,మేడకొని రాజన్న, బడికెల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

# నేటి నుండి పదో తరగతి పరీక్షలు

**- పకడ్బందీగా ఏర్పాట్లు.**

**- విద్యార్థులకు కేంద్రాల్లో కి 5 నిమిషాల సమయం ఆలస్యం వరకే మాత్రమే అనుమతి.**

**- జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు.**



**నాగర్ కర్నూల్ మార్చి 17 (అక్షరం న్యూస్):** పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు తెలిపారు. శనివారం నాగర్ కర్నూల్ పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లు ఆయన పరిశీలించారు. పదో తరగతి పరీక్షలకు విధించిన నిభంధనల గురించి వివరించారు ఆయన.. నాగర్ కర్నూల్ జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. ఈనెల 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పరీక్షలు జరగనుండగా... జిల్లాలో 10,526 మంది విద్యార్థుల కోసం 59 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందుకు జిల్లాలోని ప్రభుత్వ, గురుకుల, ప్రైవేట్ 303 పాఠశాలల్లోని 10,526 మంది విద్యార్థులు హాజరవుతారు. ఉదయం 9%--%30 నుంచి మధ్యాహ్నం 12%--%30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఫిజిక్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు మాత్రం ఉదయం 11గంటల వరకే ఉంటాయి. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు ఎస్సెస్సీ పరీక్షల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను వెల్లడించారు.

**ఆ వివరాలు ఆయన మాటల్లోనే..**

- 9%--%35గంటల వరకే అనుమతి.
- పరీక్షలు ప్రతిరోజు 9%--%30గంటలకు ప్రారంభం కానుండగా 8%--%30గంటల నుంచి 9%--%35గంటల వరకు మాత్రమే అనుమతిస్తాం. ఆ తర్వాత నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదు. పరీక్ష కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు జరుగుతాయి.
- పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం.
- అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు, ఫర్నీచర్, తాగునీరు, టాయిలెట్ల సౌకర్యం ఉంది. విద్యుత్ సౌకర్యం కూడా కల్పించి ఫ్యాన్లు ఉండేలా చర్యలు తీసుకున్నాం .

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు..**

- విద్యార్థులకు ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేశాం. 24గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉంటుండగా..
- 7702775340 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు తెలపొచ్చు. అయితే, సెంటర్లు ఏర్పాటుచేసిన కొన్ని పాఠశాలల పేర్లు ఒకే తరహాలో ఉన్నందున కేంద్రాలను ముందురోజే చూసుకుంటే ఇబ్బంది ఉండదు.
- పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేలా 59 కేంద్రాలకు అంతే సంఖ్యలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, సిట్టింగ్ స్క్వాడ్‌తో పాటుట 527మంది ఇన్విజిలేటర్లను నియమించాం.
- వీరికి తోడు ఐదు శాతం అదనపు సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారు.

**నిఘా పటిష్టం..**

- ప్రతీ పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం.
- ప్రశ్నాపత్రాలను పటిష్టభద్రత వాహనాల్లో మాత్రమే తరలించేలా ఆదేశాలు జారీ చేశాం. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడమే కాక సమీపంలోని జిరాక్స్‌సెంటర్లను మూసివేయిస్తాం. వైద్యసిబ్బంది సైతం అందుబాటులో ఉంటారు.

**హాల్‌టికెట్లు ఇవ్వకుంటే చర్యలు..**

- ఎస్సెస్సీ విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు, ఇతర కారణాలతో యాజమాన్యాలు హాల్‌టికెట్లు ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటాం. విద్యార్థులు తమ హాల్‌టికెట్లను www.bse.telangana.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
- ఇక ఎవరైనా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే చర్యలు ఉంటాయి. ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది దీన్ని ప్రోత్సహించినట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.
- పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు అనుమతి లేదు ఎవరైనా అతిక్రమిస్తే శాశ్వతంగా ఉద్యోగాలు పోతాయని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.